ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY


5

తిరుపతి

జిల్లా వార్తలు

ఆదివారం 10 మార్చి 2024

వాలంటీరోపాఖ్యానం



కర్తవ్యం సినిమాలో విలన్ క్యారెక్టర్ ఫేమస్ డైలాగ్ 'నీ మీద నాకు విరక్తి కలిగింది' అన్న రీతిలో ఒక లబ్ధిదారుని మీద వాలంటీరుకు ఎందుకో విరక్తి కలిగింది. 'నావల్లనే గదా నీ అకౌంట్‌లో ఫలానా పథకం ద్వారా ఇన్ని కాసులు పడినాయి, ఆ కాసులన్నీ కక్కు ముందు..' అంటూ లబ్ధిదారునితో చాటింగ్‌లో చనువుగా బెదిరించాడు. అదేందబ్బా అని అంతే చనువుగా అడిగితే, 'ఏం జేస్తానో జూడు..' అంటా హెచ్చరికలు జారీ చేసినాడు. అక్కడితో ఆగితేగదా. ఒకరోజు రాత్రి లబ్ధిదారుని ఇంటికి నేరుగా వెళ్లిపొయ్యినాడంట. 'నీ కొడుకు రాత్రిళ్లల్లో ఎప్పుడంటే అప్పుడు వొస్తావుంటాడు. కాళ్లూసేతులూ ఇంచేస్తా.. నా.. ఏమనుకుంటా వుండాడో..'అని బెదరగొట్టేసినాడంట. దీంతో పాపం... అసలే ప్రతిపక్ష పార్టీ నాయకుల వద్ద చిరుద్యోగం చేసుకుంటున్న యువకుడైన లబ్ధిదారుడు బెదిరిపోతా వుండాడు. శాంతిపురం మండలంలోని ఓ గ్రామంలో ఇది జరిగింది. 'వాలంటీర్లు అధికార పార్టీ జట్టు అనడానికి ఇంతకన్నా రుజువు ఏంగావాలప్పా, మీరు జెప్పండి?' ఊరి జనం నోళ్లు నొక్కుకుంటా ఉండారు.

- కుప్పం

● అట్టంటనా!

షెడ్యూల్ ఎప్పుడబ్బా....

నగరి నియోజకవర్గంలోని వైసీపీ క్యాడర్‌కు విచిత్రమైన కష్టం వచ్చిపడింది.. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు విడుదల చేస్తారో తమ కష్టాలు ఎప్పుడు గట్టెక్కుతాయోనని ఆశగా కాదు ఆతృతతో ఎదురుచూస్తున్నారు. ఏమా కష్టమని ఆరా తీయగా ఆసక్తికర సమాధానం వస్తోంది. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మంత్రి రోజా నగరి నియోజకవర్గం మొత్తం కలియ తిరిగేస్తున్నారు. ప్రారంభోత్సవాలు, భూమి పూజలు, ఆత్మీయ సమావేశాల పేరుతో ఏదో ఒక సందర్భాన్ని సృష్టించుకుని మరీ ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో మంత్రి వచ్చే ప్రతి కార్యక్రమానికీ జనాలను పోగేయడం ద్వితీయ శ్రేణి నాయకులకు తలకు మించిన భారంగా మారుతోంది. ఒకటి, రెండుసార్లు అయితే పర్వాలేదు గానీ... ఏకంగా వారంలో నాలుగైదు సార్లు మంత్రి రోజా హాజరయ్యే కార్యక్రమాలకు జనసమీకరణ చేయాల్సి రావడంతో స్థానిక నాయకులకు చుక్కలు కన్పిస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.... ఇటీవల అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభకు సుమారు వంద బస్సులను ఏర్పాటు చేసినా వైసీపీ క్యాడర్ ఆసక్తి చూపకపోవడంతో ఖాళీగా వెళ్లి వచ్చాయి. ఈ విషయంపై మంత్రి కార్యాలయం మండల స్థాయి నాయకులపై కస్సుబుస్సులాడింది. అలాగే మూడు రోజుల క్రితం పుత్తూరులోని గోవిందమ్మగుంటలో జగనన్న సమావేశం మందిరాన్ని మంత్రి రోజా దంపతులు ప్రారంభించారు. సుమారు 2 వేలమందికి ఆహ్వానాలు అందించి భోజన ఏర్పాట్లు కూడా చేశారు. తీరా సమావేశానికి పదోవంతు కూడా హాజరుకాకపోవడంతో గేటు పుత్తూరుకు చెందిన ప్రజాప్రతినిధులపై చిర్రుబుర్రులాడినట్లు వైసీపీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది.క్యాడర్‌ను నమ్ముకుంటే అధిష్ఠానం వద్ద మైనస్ అవుతుందని గమనించిన మంత్రి కార్యాలయం ప్రత్యామ్నాయ మార్గాలను నమ్ముకోవడం మొదలెట్టింది. నియోజకవర్గంలో ఛరిష్మా అలాగే ఉందని నిరూపించుకునేందుకు తాయిలాలకు తెరదీశారు. కులసంఘాలు, అంగన్వాడీలు, డ్వాక్రా సిబ్బంది, ప్రభుత్వ ఉపాధ్యాయులు, విలేఖరులు ఇలా.. ఒక్కొక్క వర్గాన్ని ఆకట్టుకునే విధంగా గిఫ్ట్‌లు అందిస్తూ కార్యక్రమాలను నెట్టుకొస్తున్నారని అధికార పార్టీ క్యాడర్ చెవులు కొరుక్కుంటోంది. వలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు, కిందిస్థాయి క్యాడర్‌కు సంబంధాలు దాదాపుగా తెగిపోయాయి. పైగా ఇప్పటికీ పనులు కాని వారు, ఆశించిన పదవులు దక్కని నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మంత్రి కార్యక్రమానికి హాజరు కావాలని ఫోన్లు మీద ఫోన్లు వస్తున్నా లైట్ తీసుకుంటున్నారు. దీంతో జనసమీకరణ సంగతి అటుంచి పార్టీ క్యాడర్ కూడా కార్యక్రమాలకు హాజరుకాని పరిస్థితి. దీంతో జనసమీకరణకు చేతి చమురు వదిలించుకుంటున్నామని పల్లెల్లో ఉన్న నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లేకుంటే మంత్రి కార్యాలయం ఆగ్రహానికి గురికావాల్సి వస్తోంది. షెడ్యూల్ విడుదలైతే తప్ప తమ కష్టాలు కడతేరవని వైసీపీ నాయకులు భోరుమంటున్నారు.

- పుత్తూరు అర్బన్



ముక్కంటిక్షేత్రం....

జనసంద్రం



ముక్కంటి రథోత్సవానికి హాజరైన భక్తజనం

శ్రీకాళహస్తి, మార్చి 9:వాయులింగేశ్వరుడి రథోత్సవాన్ని తిలకించడానికి తరలివచ్చిన వేలాదిమంది భక్తులతో శ్రీకాళహస్తి జనసంద్రమే అయింది.ఓం నమఃశివాయ... హర హర మహాదేవ శంభోశంకరా... అంటూ చతుర్మాడ వీధులు మార్మోగాయి.శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం జరిగిన రథోత్సవాన్ని తిలకించడానికి తరలివచ్చిన భక్తులతో ఉదయం 9 గంటల నుంచే తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధి, బజారు వీధి నిండిపోయాయి.పార్వతీ పరమేశ్వరులు అలంకార మండపం నుంచి బిక్షాల గాలిగోపురం ముందు భాగాన ఉన్న రథాల వద్దకు చేరుకున్నారు. స్వామివారిని పెద్ద రథంలో అధిరోహింపజేసిన అర్చకులు హారతులు సమర్పించి ఉత్సవానికి శ్రీకారం పలికారు. రథానికి ఉన్న మోకులను వందలాదిమంది. భక్తులు ముందుకు లాగారు తేరువీధి, నెహ్రూవీధి మీదుగా స్వామివారి రథాన్ని బేరివారి మండపం సమీపంలోని నవ సంధి గణపయ్య వరకు మొదట లాగారు.ఆ తరువాత అమ్మవారి రథాన్ని ముందుకు కదిలించారు. జ్ఞాన ప్రసూనాంబ రథాన్ని పెండ్లిమండపం వరకు తరువాత స్వామివారి రథాన్ని బిక్షాల గాలిగోపురం వరకు తీసుకెళ్లారు. అనంతరం అమ్మవారి రథాన్ని నగరి వీధి మీదుగా బిక్షాల గాలిగోపురం వరకు తీసుకొచ్చి యథా స్థానాల్లో చేర్చారు. అనంతరం ఉత్సవర్లకు హారతులు సమర్పించి ఆలయంలోకి తీసుకెళ్లారు. రథాలు కదులుతున్న సమయంలో ఉప్పు, మిరియాలు చల్లుతూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి, ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈవో నాగేశ్వరరావు, పాలక మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ అధికారులు, పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏయే సీట్లు అడుగుతారో!



- బీజేపీ కోరే స్థానాలపై సర్వత్రా ఆసక్తి
- తిరుపతి ఎంపీ సీటు అడిగే అవకాశం
- శ్రీకాళహస్తి, తిరుపతి, తంబళ్ళపల్లె స్థానాలపైనా ప్రచారం
- రెండు రోజుల్లో రానున్న స్పష్టత

తిరుపతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం, జనసేన పార్టీలతో బీజేపీకి పొత్తు కుదిరిన నేపథ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఆ పార్టీ ఎన్ని స్థానాలు, ఏయే స్థానాలు కోరనుందనేది సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో తిరుపతి పార్లమెంటు స్థానం కోరే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి.1999లో ఇక్కడి నుంచి బీజేపీ-టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా ఆ పార్టీ తరపున నందిపాకు వెంకటస్వామి ఎంపీగా గెలిచిన సంగతి తెలిసిందే. పుణ్యక్షేత్రం కావడం, గతంలో ప్రాతినిధ్యం వహించి వుండడం వంటి కారణాలతో తిరుపతి ఎంపీ సీటు కావాలని గట్టిగా పట్టుబట్టేందుకు అవకాశాలున్నాయి.2021 ఎంపీ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసిన రిటైర్డు ఐఏఎస్ అధికారిణి రత్నప్రభ వచ్చే ఎన్నికల్లో అభ్యర్థి కావడానికి ఆస్కారం వుంది. అయితే పార్టీ వర్గాల సమాచారం ప్రకారం తిరుపతికి చెందిన ముని సుబ్రమణ్యం, డాక్టర్ శ్రీహరిలతో పాటు రిటైర్డు ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు తదితర పేర్లు కూడా అధిష్ఠానం పరిశీలనలో వున్నాయి. ఇక అసెంబ్లీ స్థానాల విషయానికొస్తే తిరుపతి, శ్రీకాళహస్తి, మదనపల్లె, తంబళ్ళపల్లెల్లో ఒకటి లేదా రెండు స్థానాలు కోరే పరిస్థితి వుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. శ్రీకాళహస్తిలో పార్టీ ఉనికిని కాపాడుతున్న కోలా ఆనంద్ పలువురు ముఖ్య నేతలతో పరిచయాలు కలిగి వుండడంవల్ల శ్రీకాళహస్తి సీటు కోసం ఆయన బీజేపీ పెద్దలపై ఒత్తిడి తెచ్చే అవకాశముంది. అలాగే తిరుపతి నుంచీ పోటీ చేయడానికి కూడా స్థానిక పార్టీ నేతలు గట్టిగా యత్నిస్తున్నారు. 2014-19 నడుమ బోర్డు సభ్యుడిగా వ్యవహరించిన భానుప్రకాష్‌రెడ్డికి టీటీడీ వ్యవహారాలపై లోతైన అవగాహన వుంది.టీటీడీ తీసుకుంటున్న పలు వివాదాస్పద నిర్ణయాలపై స్థానికంగానూ, న్యాయస్థానాల ద్వారానూ పోరాడుతున్నారు. ఆయన కూడా బీజేపీ పెద్దలతో వున్న సన్నిహిత సంబంధాలను ఉపయోగించుకుని తిరుపతి అసెంబ్లీకి పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అదే సమయంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ కూడా అవకాశం కోసం యత్నిస్తున్నారు. తిరుపతికే చెందిన శాంతారెడ్డి పార్టీలో సీనియర్ నేతగా వున్నారు. ఆమె ఇదివరకూ జాతీయ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగానూ, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగానూ పనిచేశారు. అయితే శాంతారెడ్డి తానుగా టికెట్ కోరేందుకు ఇష్టపడడం లేదని, తనను గుర్తించి టికెట్ కేటాయిస్తే పోటీచేయడానికి సిద్ధంగా వున్నారని ఆమె సన్నిహిత అనుచరులు చెబుతున్నారు. కాగా పశ్చిమాన మదనపల్లె, తంబళ్ళపల్లె నియోజకవర్గాల్లో కూడా బీజేపీ ఉనికి కొంత మేర వుంది. సీనియర్ నాయకుడైన చల్లపల్లి నరసింహారెడ్డి కూడా ఈ రెండింటిలో ఒక చోట నుంచీ పోటీ చేసే ఛాన్సు కోసం ప్రయత్నాలు ఆరంభించారు. ఆయనకు కూడా పార్టీలో పైస్థాయిలో విస్తృత పరిచయాలున్నాయి. దానికి తోడు గతంలో తంబళ్లపల్లె నుంచీ ఒకసారి టీడీపీ పొత్తులోనూ, పలుసార్లు బీజేపీ తరపున ఒంటరిగానూ పోటీ చేశారు. 2014లో మదనపల్లె నుంచీ కూడా టీడీపీ పొత్తుతో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ దఫా ఆయన చివరి అవకాశంగా భావించి గట్టిగా ప్రయత్నించే పరిస్థితి కనిపిస్తోంది. అయితే ఈ నాలుగు స్థానాల్లో వాస్తవంగా బీజేపీ అధిష్ఠానం ఎన్ని స్థానాలు, ఏయే స్థానాలు కోరుతుందనేది వేచి చూడాల్సి వుంది. ఈ విషయంలో స్పష్టత రావడానికి మరో రెండు రోజులు పడుతుందని సమాచారం. బీజేపీ కోరే అసెంబ్లీ స్థానాలపై కూడా జాతీయ స్థాయిలోనే నిర్ణయం తీసుకుంటారని స్థానిక నేతలు చెబుతున్నారు. దీంతో పార్టీ నిర్ణయం, ప్రకటనల కోసం ఈ నాలుగు నియోజకవర్గాలకు చెందిన బీజేపీ ఆశావహులు, పార్టీ కార్యకర్తలు ఆతృతగా వేచి చూస్తున్నారు.

నేత్రపర్వంగా తెప్పోత్సవం



శివరాత్రి ఉత్సవాల్లో శనివారం రాత్రి నారద పుష్కరిణిలో శివపార్వతుల తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఉత్సవ మూర్తులను చప్పరాలపై అధిష్ఠింపజేసి మంగళ వాయిద్యాలు, మేళతాళాల మధ్య బాబు అగ్రహారంలోని నారద పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. వినాయకస్వామి, శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప ముందుకు సాగారు. శ్రీకాళహస్తీశ్వరుడు ఓ తెప్పపై, జ్ఞానాంబిక మరో తెప్పపై ఆశీనులు కాగా అర్చకులు హారతులు సమర్పించి ప్రదక్షిణలు ప్రారంభించారు.మొత్తం 5 ప్రదక్షిణలుగా స్వామి అమ్మవారు పుష్కరిణిలో విహరించారు.తరువాత ఉత్సవర్లను కోనేరు నుంచి వెలుపలకు తీసుకొచ్చి నైవేద్యం సమర్పించారు. అక్కడినుంచి పురవీధుల్లో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.

నేడు శివపార్వతుల కల్యాణం : మహాశివరాత్రి ఉత్సవాల్లో ఆదివారం రాత్రి శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నారు. రాత్రి 9 గంటల తరువాత గజవాహనంపై శ్రీకాళహస్తీశ్వరుడు, సింహ వాహనంపై జ్ఞానప్రసూనాంబదేవి పెండ్లిమం డపం వద్దకు చేరుకుంటారు. సోమవారం వేకువ జామున స్వామి వారి కల్యాణం నిర్వహిస్తారు. కళ్యాణోత్సవానికి ఆదివారం ఉదయం కాణిపాక ఆలయం, సాయంత్రం టీటీడీ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలను సమర్పించనున్నారు.

కొందరికే లింగోద్భవ దర్శనం

- శ్రీకాళహస్తీశ్వరాలయంలో హోరెత్తిన నిరసన



నాలుగో గేటు సుపథమండపం వద్ద భక్తుల నిరసనలు

శ్రీకాళహస్తి, మార్చి 9:పరమ పావనంగా భావించే ముక్కంటి లింగోద్భవ దర్శనాన్ని కొందరికే పరిమితం చేయడంపై భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కడుపు మండిన భక్తులు అధికారుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శనివారం వేకువజామున 2గంటలకు పరమశివుడికి శుద్ధి అభిషేకం నిర్వహించారు. అప్పటి నుంచి 4.30 గంటల దాకా కీలక అభిషేకాల ఘట్టం నిర్వహించారు. ఉదయం 6 గంటల వరకు భక్తులను మహాలఘు దర్శనానికి అనుమతించారు.నందిసేవ రాత్రి 12 గంటలకు ప్రారంభమై 3.30గంటల వరకూ సాగింది.అదే సమయంలో లింగోద్భవ దర్శనం కూడా ఉండడంతో తక్కువగానే జనం వచ్చారు.సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు భక్తులు ఆలయం వద్ద నిరీక్షించారు.అయితే లింగోద్భవ సమయం ఆరంభం కాకముందే ఎమ్మెల్యే మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు, వారి కుటుంబ సభ్యులు, వీఐపీలు ఆలయంలోకి చేరుకున్నారు. అధికార పార్టీకి అయిన వారంతా లోపలికి దర్జాగా వెళ్లిపోయారు.లింగోద్భవ అభిషేకాలు ప్రారంభమయ్యే సమయానికి ఎన్నడూ లేని విధంగా ఆలయ నాలుగు ద్వారాలను మూసివేశారు. ఎందుకిలా చేశారంటూ భక్తులు నాలుగో గేటు వద్ద నిరసనలకు దిగారు. ఆలయం నిండిపోయింది కాబట్టి తలుపులు మూసివేసినట్లు అధికారులు సెలవిచ్చారు. రద్దీ తక్కువగానే వున్నప్పటికీ ఎందుకు అనుమతించరని భక్తులు నిలదీశారు.డౌన్ డౌన్ వీఐపీ ... డౌన్ డౌన్ ఈవో అంటూ నినాదాలు చేశారు.అధికారులు తాపీగా ద్వారాలు తెరిచేప్పటికి అభిషేకాలు ముగిసిపోవడంతో భక్తులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.అధికార పార్టీ నాయకులు, వీఐపీలు మాత్రమే మీకు ముఖ్యమా అంటూ ప్రశ్నించారు.నిజానికి ఆలయంలో మహాలఘు దర్శన విధానం అమల్లో ఉంది.సామాన్య భక్తులు దూరం నుంచి దర్శనం చేసుకుని పోతుంటారు. వీఐపీలు, అధికార పార్టీ నాయకులు అంతరాలయంలో తిష్ట వేసుకోవచ్చు.అలాంటిది వారి కోసం పూర్తిగా ఎందుకు భక్తులను నిలువరించాల్సి వచ్చిందని పలువురు ప్రశ్నిస్తున్నారు.అధికారులు సక్రమంగా క్యూలైన్లు పర్యవేక్షిస్తే ఎంతమంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా నిర్వహించవచ్చని, గతంలో ఎంత వుంది వచ్చినా అందరికీ లింగోద్భవ భాగ్యం కల్పించేవారని గుర్తు చేస్తున్నారు.అలాగే రథోత్సవం,తెప్పోత్సవంలో ఎమ్మెల్యే రాజకీయ ప్రసంగాలు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.గత పాలకులు చేయలేని ఎన్నో పనులు తాను చేశానని చెప్పుకున్న ఆయన తనను మహిళలందరూ ఆశీర్వదించాలని కోరారు.తెప్పోత్సవం తరువాత మహిళలకు అందజేయడానికి తెచ్చిన చీరలను అవమానకరంగా జనంపైకి విసిరారు.

బస్సుల్లేక జనం పాట్లు

- సిద్ధం సభకు 155బస్సుల తరలింపుతో ప్రయాణికుల పడిగాపులు



తిరుపతి బస్టాండులో బస్సులకోసం నిరీక్షణ

తిరుపతి అర్బన్, మార్చి 9: సిద్ధం పేరిట నిర్వహిస్తున్న వైసీపీ ప్రచారసభలు ఆర్టీసీ ప్రయాణికులతో పాటు విద్యాసంస్థల యాజమాన్యాలకు తలనొప్పిగా మారిపోతు న్నాయి.ఎక్కడ సభ జరిగినా చుట్టుపక్కల జిల్లాల ఆర్టీసీ బస్సులను,విద్యాసంస్థల బస్సులను జనాన్ని తరలించడానికి తీసుకువెళుతుండడంతో ఆ రెండుమూడు రోజులు ప్రయాణికుల,విద్యార్థుల అవస్థలు అన్నీఇన్నీ కావు. శివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే శైవక్షేత్రాలకు 436బస్సులు కేటాయించిన ఆర్టీసీ అవి తిరిగి డిపోలకు చేరకుండానే బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఆదివారం జరిగే సిద్ధం సభకు జనాన్ని తీసుకువెళ్లడానికి అట్నించి అటే పంపించివేయడంతో బస్టాండుల్లో జనం బస్సులకోసం శనివారం నుంచే పడిగాపులు కాశారు. మొత్తం 155బస్సులను ఎంపిక చేయగా వాటిలో ఇప్పటికే 60బస్సులు బాపట్ల జిల్లా కోటప్పకొండ కనుమమార్గంలో శివరాత్రి స్పెషల్స్‌గా నడుస్తున్నాయి. ఆదివారం ఉదయం అదే జిల్లాలోనే జరిగే సిద్ధం సభకు వాటిని అక్కడ్నించే పంపించేశారు.కోటప్పకొండకు వెళ్లిన జంట డ్రైవర్లు సిద్ధం సభకు వెళ్లేందుకు అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. మూడు రోజులుగా కొద్దిపాటి విశ్రాంతితో బస్సులు నడుపుతుంటే మరో రోజు విధులు పొడిగించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది.మిగిలిన 95బస్సులు ఆయా డిపోల నుంచి ఆదివారం వేకువజామున బయల్దేరి నెల్లూరుజిల్లాలో వివిధ నియోజకవర్గాల కేంద్రాలకు చేరుకోనున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతిలో శనివారం ఉదయం నుంచే బస్సుల కొరతతో జనం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాయచోటి, పీలేరు, మదనపల్లె ప్రాంతాలకు రాకపోకలు సాగించే బస్సుల కొరతతో ప్రయాణీకులు ప్లాట్‌ఫామ్స్ వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది.అడపాదడపా వచ్చిన బస్సుల్లో సీట్లకోసం తోపులాడుకున్నారు.పిల్లలు,మహిళలు,వృద్ధులు పడరానిపాట్లు పడ్డారు.



బస్సుల కొరతతో ప్రయాణికుల ఇబ్బందులు

పరిశ్రమలపైనా రవాణాశాఖ ఒత్తిడి

తడ/నాయుడుపేట, మార్చి 9: సిద్ధం సభకు జనాల్ని తరలించేందుకు బస్సులు ఇవ్వకపోతే ఇబ్బంది పడతారంటూ పరిశ్రమల, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై రవాణాశాఖ చేస్తున్న వత్తిడిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.సూళ్లూరుపేట నుంచి సభ జరిగే మేదరమెట్లకు రానూపోనూ సుమారు 600కిలోమీటర్ల దూరముంటుంది.బస్సులకు ఆయిల్ ఖర్చులతోపాటు ఇద్దరు డ్రైవర్లు తప్పనిసరి కావడంతో యాజమాన్యాలు లబోదిబోమంటున్నాయి. గత నెలలో అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభకు బస్సులు ఏర్పాటు చేశామని, పక్షం రోజులు గడవకముందే మరోసారి బస్సులను ఏర్పాటు చేయడం తలకుమించిన భారమని పరిశ్రమల,పాఠశాలల యాజమాన్యాలు రవాణాశాఖ వద్ద మొరపెట్టుకున్నా... ససేమిరా అనడంతో బస్సులను ఏర్పాటు చేయకతప్పలేదు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో 6మండలాలకు 30 బస్సులను ఏర్పాటు చేయగా, రెండు మున్సిపాలిటీల నుంచి 12 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిసింది.ఆదివారం తెల్లవారుజామున ఈ బస్సులు బయలుదేరనున్నాయి.ఒక్కో బస్సుకు 50మంది చొప్పున తరలించేందుకు నిర్ణయించి సదరు బస్సులో అల్పాహారం, భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు.సూళ్లూరుపేట డిపోలో 42 బస్సులుండగా, శివరాత్రి సందర్భంగా ఇటు శ్రీకాళహస్తి, అటు శ్రీశైలం ప్రాంతాలకు కొన్ని ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడుపుతోంది. సిద్ధం సభకు మరో 8 బస్సులను కేటాయించడంతో నెల్లూరు, గ్రామీణ ప్రాంతాల రూట్లలో ప్రయాణించే బస్సులపై ఈ ఎఫెక్ట్ పడింది. వరుసగా 3 రోజులు సెలవుదినాలు కావడంతో ఆర్టీసీలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. ఈ నేపథ్యంలో బస్సులు లేకపోవడంతో ప్రయాణికుల అవస్థలు అన్నీఇన్నీ కావు.

పేదల గృహాలు తొలగిస్తున్నారని ప్రశ్నిస్తే దాడి చేస్తారా?

● ఇద్దరు సీఐలపై చర్యలు తీసుకోవాలన్న సుధారెడ్డి



కాలికైన గాయాన్ని చూపుతున్న సుధారెడ్డి

తిరుచానూరు, మార్చి 9: తుమ్మలగుంటలో రాత్రి వేళ కరెంటు ఆపుచేసి పేదల ఇళ్లను కూల్చివేస్తుంటే ప్రశ్నించిన తనపై ఇద్దరు సీఐలు దాడికి పాల్పడి అమర్యాదగా ప్రవర్తించారని టీడీపీ నాయకురాలు పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీకి, మానవహక్కుల కమిషన్‌కు, మహిళా కమిషన్‌కు ఆధారాలతోపాటు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. తిరుచానూరు రఘునాథ రిసార్ట్స్‌లోని ఆమె స్వగృహంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ తిరుపతి ఈస్ట్ సీఐ మహేశ్వరరెడ్డి, రేణిగుంట సీఐ మల్లికార్జున్ దాడి చేయడంతో తన కాలికి తీవ్రగాయమైందన్నారు. రాత్రి పూట తొలగింపు ఏమిటని ప్రశ్నిస్తుండగా 40మంది పోలీసులు తనపైకి దూసుకువచ్చారన్నారు.రక్షణగా నిలవాల్సిన పోలీసులే దాడులకు తెగబడడం బాధించిందన్నారు.మఠం భూములు అమ్మకూడదు, కొనకూడదని తెలిసినా ఎమ్మెల్యే సోదరులు అమాయక ప్రజలకు మాయమాటలు చెపల్పి అమ్మేశారన్నారు.చర్యలు తీసుకోవాలనుకుంటే పునాదులు వేసేటప్పుడే అడ్డుకోవాల్సిందని, లక్షలు ఖర్చు చేసి ఇళ్లు నిర్మించుకున్న తరువాత అక్రమకట్టడాలని చెప్పి వాటిని ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు.

పోలీసుల దాడి అవాస్తవం : సీఐ

తిరుపతి (నేరవిభాగం), మార్చి 9 : పోలీసులు తనపై దాడి చేసినట్లు పులివర్తి సుధారెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమని తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు.హథీరాంజీ మఠం అధికారులతో సుధారెడ్డి వాగ్వాదానికి దిగిన సమయంలో సీఐలిద్దరూ మహిళా సిబ్బంది సహాయంతో ఆమెను అక్కడ నుంచి పంపివేయడం జరిగిందని, ఆమెపై ఎలాంటి దాడి జరగలేదన్నారు.

శివనామస్మరణతో పులకించిన తలకోన

సిద్ధపూజోత్సవంతో ముగిసిన శివరాత్రి ఉత్సవాలు



తలకోనలో సిద్ధపూజోత్సవం



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

ఎర్రావారిపాలెం, మార్చి 9: తలకోన సిద్ధేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలు శనివారం సిద్ధపూజోత్సవంతో ముగిశాయి. ఐదురోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో 50 వేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. జంగమ దేవరులు శంఖం పూరించగా, గొల్లలు ఆది దేవుడిని కీర్తిస్తుండగా, వేద పండితులు సిద్ధ పూజోత్సవాన్ని నిర్వహించారు. సిద్ధులు(14ఏళ్లలోపు బాలురు) సిద్ధ ప్రసాదాన్ని మిరాశీదారులకు, సంతాన సాఫల్యం కోసం వరపడిన మహిళలకు వితరణ చేయడంతో ఉత్సవాలు ముగిశాయి. శివరాత్రి ఉత్సవాలను చూడలేకపోయిన వారి కోసం మారు పొంగళ్ళ ఉత్సవం ఈనెల 16 తేది జరగనుంది.

సిద్ధేశ్వరుడి ఆదాయం రూ.9 లక్షలు

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వామి వారి ఆదాయం రూ.9 లక్షలు వచ్చినట్టు సీఎఫ్‌వో కిరణ్ కుమార్ తెలిపారు. వివిధ సేవా టికెట్ల ద్వారా రూ.6,54,270, తాత్కాలిక హుండీ ద్వారా రూ.2,53,758 వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఈవో జయకుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు నాగిరెడ్డి, మంజుల, జయంత్, గాతా, గంగోజీ, ప్రధాన అర్చకులు ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

కల్యాణ వెంకన్న సేవలో హైకోర్టు జడ్జి



చంద్రగిరి, మార్చి 9: శ్రీనివాసమంగాపురంలో వెలసిన కల్యాణ వేంకటేశ్వర స్వామిని ఏపీ హైకోర్టు జడ్జి మల్లికార్జునరావు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామి దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తిరుచ్చి వాహనంపై కల్యాణ వెంకన్న దర్శనం



చంద్రగిరి, మార్చి 9: శ్రీనివాసమంగాపురంలో వెలసిన కల్యాణ వేంకటేశ్వర స్వామి శనివారం సాయంత్రం తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 10.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను విశేషంగా అలంకరించి, తిరుచ్చి వాహనంపై అధిష్ఠించి మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు వెంకటస్వామి, మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా శివపార్వతుల కల్యాణం



ముక్కోటిలో ఉత్సవర్లకు కల్యాణోత్సవం

చంద్రగిరి, మార్చి 9: తొండవాడ స్వర్ణముఖినది ఒడ్డున వెలసిన అగస్త్యేశ్వరస్వామి దేవాలయంలో శనివారం సాయంత్రం శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం వేకువజామున 3 గంటలకు లింగోద్భవ అభిషేకాన్ని నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం 5 గంటలకు నటరాజ కల్యాణ మండపంలో పార్వతీ పరమేశ్వర్ల ఉత్సవర్లకు కల్యాణోత్సవం నిర్వహించారు.ఆలయ ధర్మకర్త మొగిలి రఘునాథ రెడ్డి పాల్గొన్నారు. చంద్రగిరిలోని శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో కల్యాణోత్సవం, ప్రాకారోత్సవం, ఊంజల్ సేవ శయనోత్సవం, పూలంగి సేవ నిర్వహించారు. చంద్రగిరి మండలం ఇందిరమ్మ కాలనీ సమీపంలోని మల్లయ్యకొండపై మహాశివరాత్రి సందర్భంగా వెంకటంపేట గ్రామస్తులు విశేష పూజలు నిర్వహించారు. మహాభారతంలోని వస్త్రాపహరణం నాటక ప్రదర్శన కూడా నిర్వహించారు.

సింగిరికోన జలపాతంలో పడి చిన్నారి మృతి

నారాయణవనం, మార్చి 9: మండల పరిధిలోని సింగిరికోన జలపాతంలో పడి 18నెలల చిన్నారి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు... మండలంలోని అరణ్యం కండ్రిగ పంచాయతీ, ఈశ్వర యానాది కాలనీకి చెందిన సాయికుమార్, ద్రాక్షాయని దంపతులు కుమార్తె జ్ఞానం(18 నెలలు)తో కలిసి లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి వెళ్లారు. అక్కడి జలపాతంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు చిన్నారి జలపాతంలో పడి మునిగిపోయింది. స్థానికులు గమనించి బయటతీసి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందింది.

ఆకట్టుకున్న ఆర్గానిక్ మేళా





తిరుపతి (కల్చరల్), మార్చి 9: తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని యూత్ హాస్టల్‌లో శనివారం ఉదయం కనెక్ట్-2 ఫార్మర్ పేరుతో రైతుల సంస్థ సేంద్రియ ఉత్పత్తుల సంతను ప్రారంభించింది. ఇందులో 12 మంది చేనత కార్మికులు తమ చేనేత ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. శనివారం మొక్కలను అంటుకట్టే విధానం, ఐదంచెల పంట విధానంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. అత్యధిక పోషక విలువలు కలిగిన దేశీయ పంట ఉత్పత్తులను ప్రదర్శించారు. రసాయన రహిత ధాన్యాల వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేసిన రైతులు తమ ఉత్పత్తులను విక్రయించడానికి స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆర్గానిక్ కాయగూరలు, ఆకుకూరల విత్తనాలు, ఎరువులు, చెక్క గానుగ నూనెలు విక్రయిస్తున్నారు. సోమవారం గృహిణులకు సిరిధాన్యాల వంటల పోటీ నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన గృహిణులు తమ పేర్లు వాట్సప్ 8309145655లో నమోదు చేసుకోవచ్చు. ఈ ప్రదర్శన సోమవారం వరకు ఉంటుందని నిర్వాహకురాలు శిల్ప తెలిపారు.

మాదే చివరి తరం

ఆర్గానిక్ మేళాలో చీరాల సమీపంలోని నీలకంఠపురం గ్రామానికి చెందిన చేనేత కుటుంబం యోగేంద్ర కుమార్ దంపతులు తమ వస్త్ర ఉత్పత్తులను వారే స్వయంగా విక్రయిస్తున్నారు. వారి వ్యథ వారి మాటల్లోనే... మేము 40 ఏళ్లుగా నేతపనిమీద ఉన్నాం. ముడి పత్తి కొని స్వయంగా చేతి మగ్గాలపై వస్త్రాలు నేస్తాం. ప్రభుత్వం నుంచి మాకు ఎటువంటి సహాయ సహకారమూ లేదు. అమ్మకాలు (మార్కెటింగ్) మేమే చూసుకోవాలి. మర మగ్గాలకు వచ్చే ప్రభుత్వ సాయం, చేతి మగ్గాల వారికి లేదు. నూలు కొనగోలుపైనా 10 శాతం జీఎస్టీ చెల్లించాలి. ఈ ఖర్చుల వల్ల విక్రయ ధర పెరుగుతుంది. అందుకే మార్కెట్లో చేనేతకు ఆదరణ తగ్గుతోంది. మా కుటుంబంలో మాదే చివరి చేనేత తరం. మాకు పిల్లలు లేరు. మా బంధువులందరూ చేనేత మానేసి వివిధ ఉద్యోగాలు, వ్యాపారాలలో కుదురుకున్నారు.



కరోనా పేరుతో పెద్ద దోపిడీ వ్యవస్థ నడుస్తోంది


● సరస్వతి కవుల



తిరుపతి (కల్చరల్), మార్చి 9: ప్రపంచంలో కరోనా పేరుతో పెద్ద దోపిడీ వ్యవస్థ నడుస్తోందని ప్రముఖ పాత్రికేయురాలు, డాక్యుమెంటరీ నిర్మాత సరస్వతి కవుల అన్నారు. శనివారం యూత్ హాస్టల్ జరిగిన ఆర్గానిక్ మేళాలో అవేకన్ ఇండియా మూమెంట్ (ఎఐఎం) తరఫున యువతలో గుండెపోటుకు కారణాలేమిటి అనే అంశం మీద ఆమె మాట్లాడారు. మానవ జీవన ప్రయాణం ప్రమాదానికి గురయ్యే విధంగా ప్రపంచ ధనవంతులు కొన్నేళ్లుగా పథకం ప్రకారం కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ పెట్టుబడిదారులు తమ ఆదాయం పెంచుకోవడం కోసం మానవులకు మందులు అలవాటు చేస్తున్నారన్నారు. చైనాలోని వూహాన్‌లో కరోనా రూపొందడానికి నిధులు ఎవరు సమకూర్చారు.. ఎవరు వ్యాపింపజేశారు.. మాస్కుల వెనుక మతలబు ఏమిటో ఒకసారి ఆలోచించాలని అన్నారు. తీవ్రతరం కాని కరోనా వంటి జబ్బును మహమ్మారిగా ప్రచారం చేయడం, లాక్‌డౌన్ విధించడం వంటివన్నీ కుబేరుల పథకంలో భాగంగానే జరిగాయన్నారు. సరైన ప్రయోగాలు చేయకుండా, పరీక్షలు నిర్వహించకుండా కొవిడ్ వ్యాక్సిన్ వాడడం వలన అనేక దుష్పరిణామాలు ఉన్నాయని, ఇటీవల పలువురు ఆరోగ్యకరంగా ఉండే యువకులు గుండెపోటుతో ఎందుకు మరణిస్తున్నారో వైద్య లోకం పరిశీలించాలని అన్నారు. మశూచి టీకా వేసుకోవడానికి ముందు ఇంతమంది క్యాన్సర్ రోగులు, మరణాలు ఉండేవి కావని గుర్తు చేశారు. అలాగే కొవిడ్ టీకా తర్వాత యువతలో పెరుగుతున్న గుండెపోటు మరణాలపై లోతైన అధ్యయనం అవసరమని తెలిపారు.

ఒకే ఎపిక్ కార్డుపై రెండు ఓట్లు


● చంద్రగిరి ఓటరు జాబితాలో మరిన్ని విచిత్రాలు



ఒకే ఎపిక్ కార్డుపై రెండు సార్లు ఉమాదేవి, వెంకట్రామయ్య పేర్లు




ఓటరు జాబితాలో చౌదయ్య ఫొటో



ఓటరు సుబ్రహ్మణ్యం ఫొటో, ఫొటో లేని ఓటరు



సుమన్ సెల్ఫీ ఫొటో



అస్పష్టంగా ఉన్న ఫొటో

తిరుపతి (కలెక్టరేట్), మార్చి 9: చంద్రగిరి నియోజకవర్గ ఓటరు జాబితాలో విచిత్రాలు ఇంకా వెలుగు చూస్తూనే వున్నాయి.ఒకే ఎపిక్ కార్డుపై రెండు ఓట్లు వుండడం, ఓటరు జాబితాలో ఫొటోలు అస్పష్టంగా గుర్తుపట్టలేని విధంగా ముద్రించడం బయటపడింది.తిరుపతి రూరల్ మండలం వెంకటపతినగర్‌లోని 183వ పోలింగ్ కేంద్రంలో ఎపిక్‌కార్డు నెంబరు ఏవైఎం 2831972 సీరియల్ నంబరు 819 ఉమాదేవి పేరుతో ఓటుహక్కు ఉంది. అదే కార్డుపైన 823లో కూడా ఉమాదేవి పేరుంది.ఓటరు ఫొటో కూడా బాలికది ఉండడం గమనార్హం.ఆమె భర్త వెంకట్రామయ్యకు అదే పోలింగ్ కేంద్రంలో ఏవైఎం2831923 ఎపిక్‌కార్డుపై 820 పేరుతో ఒక సీరియల్ నెంబరు, 821పేరుతో మరో సీరియల్ నెంబరు ఉండడం ఓటరు జాబితాలో తప్పులకు మచ్చుతునక.ఆయన ఫొటో కూడా అస్పష్టంగానే వుంది.ఓటేరులోని 231వ పోలింగ్ కేంద్రంలో సీరియల్ నెంబర్1లో ఉన్న సుబ్రహ్మణ్యం ఫొటో స్థానంలో వికలాంగ సర్టిఫికెట్ కోసం తీసుకున్న ఫొటోను ముద్రించారు.దామినేడుకు చెందిన చౌదయ్య(ఎపిక్‌కార్డు ఐఏఎక్స్ 2041838)కు కూడా వికలాంగ సర్టిఫికెట్‌లో ఉన్న ఫొటోలు దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల అసలు ఫొటోలు కూడా లేకుండా దర్శనమిస్తుండడం గమనార్హం. తిరుపతి రూరల్ మండలంలోనే అస్పష్టంగా వున్న ఫొటోలు సుమారు వెయ్యి దాకా ఉన్నాయని టీడీపీ ఆరోపిస్తోంది. ముసాయిదా జాబితాలో తప్పులు సరిచేసి తుది జాబితాను ప్రచురించాల్సిన ఎన్నికల అధికారులు ఇవేమి ప ట్టించుకోలేదని తెలుగుదేశం నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికార యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని పోలింగ్ నాటికైనా స్పష్టమైన చిత్రాలతో కూడిన పారదర్శకమైన ఓటరు జాబితా అందిస్తారో లేదో చూడాల్సిందే.

పేద విద్యార్థుల కోసం హెచ్ఎం తిరుమల యాత్ర



తిరుమలకు వెళుతున్న మధు

తిరుచానూరు, మార్చి 9: ప్రపంచంలోని విద్యార్థులందరికీ ఆయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం, అత్యున్నత ప్రమాణాల విద్య, నైతిక విలువలు, ప్రత్యేక అవసరాల పిల్లలకు ఆరోగ్యం ప్రసాదించాలని కోరుతూ పద్మావతిపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు 18 సంవత్సరాల నుంచి అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శించుకుంటున్నారు. గతంలో బీఎన్‌కండ్రిగ వెస్ట్‌వరత్తూరు మండల పరిషత్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మధు 2006 డిసెంబరు 2 నుంచి 2024 మార్చి 9వ తేదీ వరకు 888 వారాలుగా (లాక్‌డౌన్ మినహా) ప్రతి శనివారం తిరుమలకు కాలినడకన వెళ్లి పూజలు చేస్తున్నారు. ప్రస్తుతం పద్మావతిపురం జడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయలుగా పనిచేస్తున్నారు. ఆ దేవదేవుడు కరుణించేంత వరకు తన యాత్ర కొనసాగుతుందని తెలిపారు.

సిద్ధం సభను విజయవంతం చేద్దాం

తిరుపతి(రూరల్), మార్చి9: ఒంగోలులో ఆదివారం జరిగే సిద్ధం సభకు చంద్రగిరి నియోజకవర్గం నుంచి వైసీపీ శ్రేణులు ఎక్కువసంఖ్యలో హాజరై విజయవంతం చేద్దామని తుడా ఛైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ మండలంలోని తిరుచానూరు, ముళ్లపూడి, పద్మావతిపురం, వేదాంతపురం, తుమ్మలగుంట పంచాయతీలలో పార్టీ నాయకులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

చిత్తూరు మున్సిపాలిటీ అక్రమాలపై విచారణకు ఆదేశం

చిత్తూరు, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ శాఖ డైరెక్టర్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మున్సిపాలిటీలోని అవినీతి అక్రమాల గురించి టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ చిత్తూరు జేసీ శ్రీనివాసులకు గతంలో ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో స్పందన లేకపోవడంతో ఆయన రాష్ట్ర స్థాయిలో ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. దీంతో ప్రిన్సిపల్ సెక్రటరీ విచారణకు ఆదేశించారు. సప్తగిరి ప్రసాద్ ఫిర్యాదులో కొన్ని అంశాలు... 'మున్సిపాలిటీలోని పలురకాల వాహనాలకు డీజిల్, పెట్రోల్ పట్టిస్తున్నట్లు దొంగ బిల్లులు పెట్టుకుంటున్నారని.. దీంతో పాటు అధికారులు తమ సొంత వాహనాలకు కూడా డీజిల్ పట్టుకుంటున్నారని.. వాహనాల మరమ్మతు పేరుతో నిధులు కాజేస్తున్నారని.. ఇక్కడి రెవెన్యూ విభాగంలో జనన, మరణ ధ్రువపత్రాలకూ లంచం ఇవ్వాల్సిందేనని.. భవనాలను నిర్మించుకునే వారి నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులు బెదిరించి మరీ లంచాలు వసూలు చేస్తున్నారని.. పన్ను బకాయిలు వసూలు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రచార ఆటోలకు ఏకంగా రూ.17.14 లక్షలు డ్రా చేశారని.. మోటర్ల మరమ్మతు పేరుతో పెద్దఎత్తున నిధులు స్వాహా చేశారని.. కమిషనర్ తన బంగ్లాలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికంటూ పెద్దఎత్తున నిధులను దుర్వినియోగం చేశారని.. వచ్చే లంచాల్లో కమిషనర్, సిబ్బంది వాటాలు వేసుకుని పంచుకుంటున్నారని..' టీడీపీ నేత చేసిన ఫిర్యాదులో ఉన్నాయి. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరడంతో ప్రిన్సిపల్ సెక్రటరీ విచారణకు ఆదేశించారు.

డీసీవోగా నాగవర్ధన

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 9: తిరుపతి జిల్లా సహకార ఆడిట్ అధికారిగా పనిచేస్తున్న నాగవర్ధనను స్పెషల్ కేడర్ డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పదోన్నతి కల్పించి చిత్తూరుజిల్లా సహకార అధికారి (డీసీవో)గా నియమించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సహకారశాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆమె సోమవారం ప్రస్తుత ఇన్‌చార్జి డీసీవో బ్రహ్మానంద రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు.

వెంకన్న సేవలో ప్రముఖులు

తిరుమల, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో జమ్మూ కాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వేల్‌మురుగన్, ఆర్మీ లెఫ్టినెంట్ జనరల్ కరంభీర్ సింగ్, క్రికెటర్ గౌతమ్ గంభీర్, సినీ దర్శకుడు గోపీచంద్, ఎంపీ బెల్లన చంద్రశేఖర్ ఉన్నారు. వీరికి ఆలయాధికారులు దర్శనం కల్పించి, ప్రసాదాలు అందజేశారు.



మనోజ్ సిన్హా - జస్టిస్ అనుపమ చక్రవర్తి - జస్టిస్ వేల్‌మురుగన్ - కరంభీర్ సింగ్ - గౌతమ్ గంభీర్ - గోపీచంద్ - ఎంపీ చంద్రశేఖర్

ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యం

● తిరుపతిలో సైకిల్ గుర్తులేకుండా ఎన్నికలకు పోవడం బాధగా ఉంది
● జనసేన నాయకత్వం ఆహ్వానిస్తే పోటీకి ఆలోచిస్తా
● ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



తిరుపతి, మార్చి9(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని మాజీ ఎమ్మెల్యే, తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణమ్మ పిలుపునిచ్చారు. పొత్తుల్లో భాగంగా తిరుపతి అసెంబ్లీ సీటు జనసేన పార్టీకి కేటాయించిన నేపథ్యంలో శనివారం కపిలతీర్థం రోడ్డులోని పార్టీ కార్యాలయంలో శ్రేణులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. సుగుణమ్మ మాట్లాడుతూ 'విజయమే ధ్యేయంగా టీడీపీ-జనసేన-బీజేపీ మిత్రపక్షాలు పనిచేస్తున్నాయి. నిరంకుశంగా సాగుతున్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించేందుకు అందరం కలిసి పోరాటం చేయాల్సిన బాధ్యత ఉంది. జనసేన కోరిన చోట టికెట్లు ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు తిరుపతి అసెంబ్లీ సీటును ఆ పార్టీకి కేటాయించారు. ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా వారి విజయానికి కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.' అన్నారు. 'కొత్తగా పార్టీ పెట్టినవాళ్లు సెంటిమెంట్‌గా తిరుపతి నుంచి పోటీ చేయాలని భావిస్తుంటారు. ఈ క్రమంలో ఎన్టీఆర్, చిరంజీవి కూడా ఇక్కడి నుంచి పోటీచేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే 40 ఏళ్ల తర్వాత బ్యాలెట్ బాక్స్‌లో సైకిల్ గుర్తు లేకుండా ఎన్నికలకు పోతున్నామన్న బాధ, ఆవేదన కలుగుతోంది. చంద్రబాబు ఫోన్ చేసినప్పుడు కూడా ఇదే విషయం చెప్పాను. జనసేన నాయకత్వం ఆహ్వానిస్తే టీడీపీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి పోటీ చేసేందుకు ఆలోచిస్తానని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకుడు చిట్టిబాబు, రాష్ట్ర నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

డిజిటల్ టెక్నాలజీతో వ్యాపార వృద్ధి

● పద్మావతి వర్సిటీ వీసీ భారతి



కార్యక్రమంలో పాల్గొన్న వీసీ భారతి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మార్చి 9: డిజిటల్ టెక్నాలజీతో వ్యాపార వృద్ధి సాధ్యమవుతుందని పద్మావతి యూనివర్సిటీ వీసీ భారతి పేర్కొన్నారు. డిజిటల్ ప్రపంచంలో వ్యాపారం - ఎంటర్‌ప్రైనర్‌షిప్ ఎమెర్జింగ్ ట్రెండ్స్ అంశంపై శనివారం చేపట్టిన అంతర్జాతీయ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. వ్యాపార వాణిజ్య రంగాల్లో వస్తున్న మార్పులపై ఈ సదస్సు చేపట్టడం మంచి పరిణామమన్నారు. డిజిటల్ రంగం వ్యాపారాభివృద్ధికి తోడ్పడే విషయాన్ని నిపుణులు ఈ సదస్సులో చర్చించి మంచి ఫలితాలను రాబట్టాలని కోరారు. ప్రొఫెసర్ ఏఎస్ రావు మాట్లాడుతూ పేటెంట్లు పొందే విషయాన్ని తెలుసుకుని, పేటెంట్లు సాధించాలన్నారు. విదేశీ విద్యాసంస్థల ప్రతినిధులు గణేష్ (దుబాయ్), షాహిద్‌ఉద్దీన్ (బంగ్లాదేశ్), ధమ్మిక (శ్రీలంక), వీరకుమార్ (ఆఫ్రికా), పలు సంస్థల ప్రతినిధులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ రజని, నిర్వాహకులు పి.విజయలక్ష్మి, కాత్యాయిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాన్న తరహాలో మంచి పేరు తెచ్చుకుంటా



జీడీనెల్లూరు వైసీపీ ఇన్‌చార్జి కృపాలక్ష్మి

తిరుమల, మార్చి9(ఆంధ్రజ్యోతి): 'మా నాన్న ప్రజలకు సేవచేసి ఎలా మంచిపేరు తెచ్చుకున్నారో అలానే నేను తెచ్చుకుంటాను' అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె, జీడీనెల్లూరు వైసీపీ ఇన్‌చార్జి కృపాలక్ష్మి అన్నారు. తండ్రి నారాయణస్వామితో కలిసి ఆమె తిరుమల శ్రీవారిని శనివారం దర్శించుకున్నారు. ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ జీడీ నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించిన సీఎం జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. జీడీ నెల్లూరులో మంచి మెజార్టీతో పార్టీని గెలిపించి జగనన్నకు కానుకగా ఇస్తానన్నారు. అంతకు ముందు నారాయణస్వామి మాట్లాడుతూ తన కుమార్తెను జీడీ నెల్లూరు ప్రజలు వాళ్ల బిడ్డగా భావించి ఆశీర్వదించాలని కోరారు.

ఆకతాయిలను మందలిస్తే దాడి చేశారు
కానిస్టేబుల్ ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు

నాగలాపురం, మార్చి 9: భక్తులను అల్లరిచేస్తున్న వారిని మందలించిన కానిస్టేబుల్‌పై ఆకతాయిలు దాడిచేశారు. ఈ ఘటన నాగలాపురం మండలంలోని బీరుప్పంలో జరిగింది. కానిస్టేబుల్ రఘు ఫిర్యాదు మేరకు... బీరకుప్పం సమీపంలోని భూపతేశ్వర కోనవద్ద ఉన్న శివాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఎస్‌ఐ ఓబయ్య ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బంది రఘు, కృష్ణ ఇక్కడ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి బీరకుప్పం హరిజనవాడకు చెందిన గౌతమ్, ప్రతాప్, జీవన్ అనే యువకులు ఆలయ పరిసరాల్లో అరుపులు, కేకలు పెట్టడం, ఆలయానికి వచ్చిన భక్తులను అల్లరిచేయడాన్ని కానిస్టేబుళ్లు గుర్తించారు. కానిస్టేబుళ్లు వారిని మందలించి పంపించేశారు. అనంతరం తెల్లవారు జామున కానిస్టేబుళ్ల రఘు, క్రిష్ణ విధులు ముగించుకుని స్టేషన్‌కు బైక్‌పై తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో బీరకుప్పం బస్టాప్ వద్ద ఆ ముగ్గురు యువకులు వారిని ఆపి కానిస్టేబుల్ రఘుపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఆయన కుడి చేయికి గాయమైంది. ఈ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన అదే గ్రామానికి చెందిన సాయికుమార్‌పైనా దాడి చేశారు. ఎస్‌ఐ ఓబయ్య కేసునమోదు చేశారు.

ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది

● టీడీపీ భారీ విజయం ఖాయం
● ఇంటింటిప్రచారంలో పులివర్తి నాని



బ్రాహ్మణపట్టులో మాట్లాడుతున్న పులివర్తి నాని

తిరుచానూరు, మార్చి 9: ప్రజలు మార్పు కోరుకోవడం స్పష్టంగా కనిపిస్తోందని వచ్చే ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం ఖాయమని ఆ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి పులివర్తి నాని తెలియజేశారు. 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన బ్రాహ్మణపల్లి పంచాయతీలో పర్యటించారు. ఇంటింటా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. వైసీపీ ప్రభుత్వంలో కరెంటు, పెట్రోలు, డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచేశారన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి మఠం భూములు స్వాహా చేసి వెంచర్లు వేసి అమాయకపు ప్రజలకు అమ్మేశారని మండిపడ్డారు. తిరిగి మఠం భూముల్లో అక్రమ కట్టడాలు అంటూ ఎండోమెంట్ అధికారులతో కలిసి మళ్లీ కబ్జాకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరాచక పాలన పోవాలంటే టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, అమిలినేని మధు, మధుశేఖర్, మునికృష్ణారెడ్డి, మునెమ్మ, జనార్దన్‌రెడ్డి, కళావతి, ప్రకాష్, రాజశేఖర్, తిమ్మిరెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

తిరుచానూరు, మార్చి 9: తిరుచానూరు పద్మావతి అమ్మవారిని శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

టీడీపీ జిల్లా కమిటీలో పలువురికి పదవులు

తిరుచానూరు, మార్చి 9: తిరుపతి రూరల్ మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులకు జిల్లా కమిటీలో స్థానం కల్పిస్తూ చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని ఉత్తర్వులు జారీ చేశారు. జనార్ధన్‌ను చిత్తూరు పార్లమెంటు ఎస్సీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా, నరేంద్ర చిత్తూరు పార్లమెంటు వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడిగా, జనార్థన్‌రెడ్డిని తెలుగు యువత కార్యదర్శిగా, మోహన్‌రెడ్డిని బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా, ప్రకాష్‌యాదవ్‌ను బీసీసెల్ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా వారు పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్ఐఎంసీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(విద్య),మార్చి9: రాష్ట్రీయ ఇండియన్ మిలటరీ కాలేజ్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి 8వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నారని తిరుపతికి చెందిన విశ్వం పోటీ పరీక్షల శిక్షణా కేంద్రం డైరెక్టర్, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఏప్రిల్ 15వ తేదీలోపు సమర్పించాలని, జాతీయ స్థాయిలో జూన్1న ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు. 2012 జనవరి 2 నుంచి 2013 జూలై1 మధ్యన జన్మించిన వారు అర్హులని తెలిపారు. ప్రవేశపరీక్షా విధానం, దరఖాస్తు వంటి ఇతర సమాచారం కోసం 8688888802/03, 9399976999లను సంప్రదించాలని కోరారు.

రూ.3,420 కోట్లతో ఆక్వా రైతులను ఆదుకున్నాం..

ఏపీ ఆక్వా వైస్ చైర్మన్ రఘురాం



తిరుమల, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): దాదాపు రూ.3,420 కోట్లతో ఏపీలోని ఆక్వా రంగ రైతులను సీఎం జగన్ ఆదుకున్నారని ఏపీ ఆక్వా వైస్ చైర్మన్ రఘురాం అన్నారు. శనివారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఆక్వా రైతులపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలవాలని స్వామి వారిని కోరుకున్నట్లు చెప్పారు.

అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారు



సాంస్కృతిక కార్యక్రమాల్లో మహిళా ఉద్యోగులు

తిరుపతి సిటీ, మార్చి 9 : నేటి సమాజంలో పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, రుయాస్పత్రి సూపరింటెండెంట్ రవిప్రభ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రుయాస్పత్రిలోని మహిళా ఉద్యోగులు శనివారం ఎస్వీ వైద్య కళాశాల ఆడిటోరియంలో వేడుకలు జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన చంద్రశేఖరన్, రవిప్రభ మాట్లాడుతూ ఎక్కడైతే స్త్రీలకు గౌరవం దక్కుతుందో అక్కడ కరువు కష్టాలు ఉండవని మన పురాణాలు చెబుతున్నాయన్నారు. సృష్టిలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, వారిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. మహిళా ఉద్యోగుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రుయాస్పత్రి మాజీ సూపరింటెండెంట్ భారతి, ఏఆర్ఎంవో హరికృష్ణ పాల్గొన్నారు.

క్రికెట్‌లో సీఈ జట్టు విజయం

తిరుపతి అర్బన్, మార్చి 9: టీటీడీ ఉద్యోగుల క్రీడల్లో భాగంగా శనివారం ఎస్వీయూ తారకరామ మైదానంలో జరిగిన సీనియర్ అధికారుల క్రికెట్ పోటీలో ఈఈ శివరామకృష్ణ జట్టుపై సీఈ నాగేశ్వరరావు జట్టు విజయం సాధించింది. విజేత జట్టులో సీపీఆర్వో డాక్టర్ రవి, ఈఈలు జగన్మోహన్‌రెడ్డి, ప్రసాద్, డీఈ రవిశంకర్‌రెడ్డి, డిప్యూటీ ఈఈలు పార్థసారథి, చంద్రమౌళిరెడ్డి, రన్నరప్ జట్టులో గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఈఈ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఈవోలు సెల్వం, దేవేంద్రబాబు, డీఈవో భాస్కర్‌రెడ్డి ఆటగాళ్లుగా ఉన్నారు.

శరీరంలో చెవి ప్రధానమైంది



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది

తిరుపతి సిటీ, మార్చి 9 : మన శరీరంలో చెవి భాగం ఎంతో ప్రధానమని, దాన్ని భారీ శబ్దాల నుంచి రక్షించుకోకపోతే వినికిడి సమస్య వచ్చే అవకాశముందని రుయాస్పత్రి కంటి విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ వినికిడి(హియరింగ్) దినం సందర్భంగా రుయాస్పత్రి, ఎస్వీ వైద్య కళాశాల సంయుక్తంగా చెవి భాగం ప్రాముఖ్యతను వివరిస్తూ శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చెవిని జాగ్రత్తగా కాపాడుకోకపోతే ఇతర అవయవాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బలిజ ఉద్యోగుల సంక్షేమమే బీస్ లక్ష్యం



తిరుపతి(ఆటోనగర్), మార్చి 9 : జిల్లాలోని బలిజ ఉద్యోగుల సంక్షేమమే బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి(బీస్) లక్ష్యమని ఆ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నరేంద్రనాథ్, తేకల అశోక్ కుమార్ అన్నారు. శనివారం యూత్ హాస్టల్‌లో బీస్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తామని వెల్లడించారు. పేద బలిజల పిల్లల విద్యాభివృద్ధికి సహకరిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే బలిజ వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.ప్రభురెడ్డి, పి.సురేష్, పి.రవికుమార్, చంద్రశేఖర్, పి.బాలాజీ, పి.మురళీకృష్ణ, సి.ప్రసాద్, టి.మధుసూదన్, జయప్రకాష్, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు చూపండి



సమావేశంలో మాట్లాడుతున్న శివానందం

తిరుపతి(ఆటోనగర్) మార్చి 9 : ఎర్రగుట్టపై పేదలు గుడిసెలు వేసుకుంటే తొలగించారని, వారికి ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సీపీఎం నాయకులు వి.నాగరాజు, శివానందం డిమాండ్ చేశారు. యశోదానగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ పరిధిలోని జగనన్న పట్టాదారులకు స్థలాలు చూపడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. పేదల గుడిసెలు తొలగించి 15 రోజులు గడుస్తున్నా అర్హుల జాబితా తయారు చేయడంలో ఆర్డీవో, తహసీల్దార్లు నిర్లక్ష్యం వహించడం అన్యాయమన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే ఇంటి స్థలాలు ఇవ్వని పక్షంలో ఎర్రగుట్ట నుంచి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఇంటివరకు పాదయాత్ర చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దీప, నాగరాజు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

11న జాబ్ మేళా

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మార్చి 9: ఈ నెల 11న ఎస్వీయూలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఎంప్లాయిమెంట్ బ్యూరో చేపట్టే ఈ మేళాలో అపోలో ఫార్మసీ పాల్గొంటుంది. 20 వేల వేతనంతో కూడిన 100 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. టెన్త్, ఇంటర్, డిగ్రీ చదువుకున్న వారు అర్హులు. సమగ్ర వివరాల కోసం 7989810194లో సంప్రదించాలని కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు కోరారు.

స్థానికేతరులకు సీటిస్తే ఓటమి ఖాయం

నారాయణవనం వైసీపీ నేతలు

తిరుపతి(ఆటోనగర్), మార్చి9 : సత్యవేడు సీటును స్థానికేతరులకు కేటాయిస్తే ఓడిపోవడం ఖాయమని నారాయణవనం మండల వైసీపీ నాయకులు డొరైవేలు, మోహన్ వెల్లడించారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం వారు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం సత్యవేడు సీటు స్థానికేతరుడికి ఇవ్వడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో తమిళ, తెలుగు భాషలకు చెందిన వారి మధ్య తేడాలు ఉన్నాయని, ఈ దృష్ట్యా స్థానికేతరుడికి ఓటు వేయరని తెలిపారు. అంబేడ్కర్ ఆశయాలతో సామాజిక సేవ చేస్తున్న అపరంజికి సీటు కేటాయిస్తే గెలిపించుకుంటామని తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. సమావేశంలో నాయకులు రాజేంద్రన్, కృష్ణయ్య, శివరాజు, శౌరి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 683మంది గైర్హాజరు

తిరుపతి(విద్య), మార్చి 9 : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలకు జిల్లాలో శనివారం 683మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్ఐవో జీవీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. జనరల్, ఒకేషనల్ విభాగంలో 30,294మంది విద్యార్థులకుగాను 29,611మంది పరీక్ష రాశారని తెలిపారు. ఒకేషనల్‌లో 1,369మందికిగాను 1,247మంది పరీక్ష రాశారని వివరించారు.

శేషాచల కొండలను కాంక్రీట్ జంగిల్‌గా మార్చేస్తారా?

తిరుపతి అర్బన్, మార్చి 9: శేషాచల కొండలను కాంక్రీట్ జంగిల్‌గా మార్చేస్తారా అని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. శ్రీవారి ఆలయ పవిత్రత, భక్తుల భద్రతను పక్కనపెట్టి నడకమార్గాల్లో దుకాణాల నిర్మాణం ముఖ్యమా అని నిలదీశారు. భద్రతపై కేంద్ర నిఘా సంస్థలు పదే పదే హెచ్చరిస్తున్నా టీటీడీ అధికారులు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. అవినీతి అధికారులను వెంటనే బదిలీ చేయాలని కోరారు. టీటీడీ తీరుపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని ఒక ప్రకటనలో తెలిపారు.

వైభవంగా కపిలేశ్వరుడి కల్యాణం

నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు




పురుషామృగ వాహనంపై కపిలేశ్వరస్వామి - తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు

తిరుపతి (కల్చరల్), మార్చి 9: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కపిలేశ్వరస్వామి కల్యాణ కనువిందుగా నిర్వహించారు. మహాశివరాత్రి మరుసటి రోజు కల్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఆలయంలో వేకువజామున స్వామి వారికి నాలుగు అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు స్వామివారు పురుషామృగ వాహనంపై భక్తులకు కనువిందు చేశారు. అనంతరం ఆలయంలో స్వామి అమ్మవార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం 3నుంచి 3.30 గంటల వరకు అభిషేక సేవ చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి విశేష దీపారాధన నిర్వహించారు. 6 నుంచి 7 గంటల మధ్య శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గృహస్తులు పాల్గొని ఉత్సవాన్ని తిలకించారు. రాత్రి 8 నుంచి 10 గంటల వనరు తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. స్థానిక కళాకారుల సంగీత, నృత్య కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, ఎస్వీ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ ఉమ ముద్దుబాల పాల్గొన్నారు.

నేటితో ఉత్సవాలు ముగింపు : కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగియనున్నాయి. చివరి రోజు ఉదయం 6.30 నుంచి 8.30 గంటల వరకు నటరాజస్వామివారి ఊరేగింపు ఉంటుంది. 9 నుంచి 10.30 గంటల మధ్య ఆలయ పుష్కరిణిలో త్రిశూల స్నాన సేవ, సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్య ధ్వజావరోహణం, రాత్రి 8 నుంచి 10 గంటల మధ్య రావణాసుర వాహన సేవతో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయి.

ప్రజాభిప్రాయ మేనిఫెస్టో రాబోతుంది

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



సమావేశంలో మాట్లాడుతున్న పురందేశ్వరి

తిరుపతి, మార్చి9(ఆంధ్రజ్యోతి) : ప్రజాహితం కోసమే పాలన ఉండాలని, ఆ మేరకే బీజేపీ మేనిఫెస్టో ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శనివారం తిరుపతికి వచ్చిన ఆమె బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి ఇంట్లో అల్పాహారం తీసుకుని, ఓ ప్రైవేట్ హోటల్లో వృత్తికళాకారులతో సమావేశమయ్యారు. పురందేశ్వరి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రధాని నరేంద్ర మోదీ కట్టుబడి ఉన్నారన్నారు. మోదీ ప్రధాని అయ్యాక 18వేల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారన్నారు. పేదవాడి కోసం జీవన్ జ్యోతి, జీవన్ సురక్ష యోజన అమలవుతున్నాయని తెలిపారు. మహిళల కోసం కేంద్రం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. అందరి ఆలోచనలు తీసుకుని ఎన్నికల మేనిఫెస్టో రూపకల్పన చేస్తామన్నారు. నీరవ్ మోదీ లాంటి వారికి నాటి కాంగ్రెస్ పార్టీనే రుణాలు ఇప్పించిందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అనంతరం ఆమె విమానాశ్రయానికి చేరుకుని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌తో కలిసి నెల్లూరు సమావేశానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు సామంచి శ్రీనివాస్, జల్లి మధుసూదన్, గుండాల గోపినాథ్, చంద్రప్ప, వరప్రసాద్, బీడీ బాలాజీ, సుబ్రహ్మణ్యం రెడ్డి, అజయ్‌కుమార్, మల్లారపు రవిప్రసాద్, ప్రభాకర్, హరినాయుడు, మునిసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఘన స్వాగతం

తిరుపతి(ఉపాధ్యాయనగర్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి శనివారం సాయంత్రం తిరుపతిలో ఘన స్వాగతం లభించింది. శాంతినగర్‌లోని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఇంటి వద్ద ఆయనతో కలిసి పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ గుండాల గోపీనాథ్ పురందేశ్వరికి స్వాగతం పలికారు.

విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి



వనజాక్షమ్మను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

తిరుపతి(ఆటోనగర్) మార్చి 9: విశ్రాంత ఉద్యోగులు శారీరక ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలని స్విమ్స్ కార్డియాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వి.వనజాక్షమ్మ పేర్కొన్నారు. బాలాజీ కాలనీలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో శనివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు వ్యాయామం చేయాలని, మానసిక ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులు ఎస్.లక్ష్మి, ఇందిరాగౌరి, డాక్టర్ శివపార్వతి, లోకేశ్వరి, విశ్రాంత మహిళా ఉద్యోగులను సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వెంకటేశం శెట్టి, కృష్ణమూర్తి, గోపాల్, టీవీ రమణ, వి.సిద్ధయ్య, జయలక్ష్మి, పాపయ్య, బాషా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరప్రదేశ్ యువకుడి ఆత్మహత్య



మృతిచెందిన అనూప్ పాండే

తిరుపతి (నేరవిభాగం), మార్చి 9 : ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ యువకుడు తిరుపతిలో శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈస్టు పోలీసుల కథనం మేరకు.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రుద్రపూర్‌కు చెందిన అనూప్ పాండే (18) ఉపాధి కోసం కొన్నేళ్ల క్రితం తిరుపతికి వలస వచ్చాడు. కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఓ ఫ్యాన్సీ షాపులో పనికి చేరాడు. స్నేహితుడు నారాయణపాండేతో కలిసి నాదముని వీధిలోని ఎస్వీఆర్ ప్లాజాలో ఉంటున్నాడు. కుటుంబ సమస్యలు అధికం కావడం, మానసిక ఒత్తిడి పెరగడంతో ఉంటున్న గదిలోనే శనివారం ఫ్యానుకు ఉరేసుకుని మృతిచెందాడు. ప్లాజా సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి



మృతిచెందిన దేశిరెడ్డి

తిరుపతి (నేరవిభాగం), మార్చి 9 : వడదెబ్బకు శనివారం తిరుపతిలో ఒక వృద్ధుడు మృతిచెందాడు. పిచ్చాటూరుకు చెందిన దేశిరెడ్డి (80) కుటుంబ సభ్యులు పట్టించుకోక పోవడంతో కొంతకాలంగా తిరుపతిలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కపిలతీర్థం, అలిపిరి, దివ్యారామం తదితర ప్రాంతాల్లో తిరుగుతూ భిక్షాటన చేసేవాడు. వయసు మీద పడడం, తిండి సరిగా లేకపోవడంతో నీరసించిపోయాడు. శనివారం దివ్యారామంలో బహిర్భూమి కోసం వెళుతూ ఒక్కసారిగా కుప్పకూలాడు. ఎవరూ గమనించకపోవడం, ఎండ అధికంగా ఉండడంతో అక్కడే మృతిచెందాడు. విషయం గమనించిన వాకర్లు అలిపిరి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి కుమారుడు సతీష్ ఫిర్యాదు మేరకు అలిపిరి ఎస్ఐ రామస్వామి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నాడు.

నీతులు చెప్పేవారు ఆచరించి చూపండి



తిరుపతి(ఆటోనగర్) మార్చి 9 : బీజేపీ నేత, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి టీటీడీ కార్యకలాపాలపై విమర్శలు గుప్పించే ముందు ఆయన నిజాయితీగా ఉండడం నేర్చుకోవాలని వైసీపీ యువజన విభాగం నేత వాసు యాదవ్ హితవు పలికారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ ఢిల్లీ, ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న బీజేపీ నాయకులతో కలసి భానుప్రకాష్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రొటోకాల్ దర్శనాలకు ఎలా వెళతారని ప్రశ్నించారు. బోర్డు మాజీ సభ్యులుగా చట్టప్రకారం వచ్చే వసతులను వినియోగించుకోవాలే తప్పా వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఎదుటివారికి నీతులు వల్లించరాదని దుయ్యబట్టారు. ధార్మిక సంస్థలో మత కలహాలు సృష్టించే విధంగా, అభివృద్ధిని అడ్డుకుంటూ ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నేతలు చిరంజీవి, పి.సురేష్, బలరామ్, అనిల్‌రెడ్డి, ప్రకాష్, ప్రేమ్‌కుమార్, హరి పాల్గొన్నారు.

తిరుమలలో తెప్ప నిర్మాణ పనుల ప్రారంభం

20 నుంచి 24వరకు తెప్పోత్సవాలు



సిద్ధమవుతున్న తెప్ప

తిరుమల, మార్చి9 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి పుష్కరిణిలో తెప్ప నిర్మాణ పనులు మొదలయ్యాయి. ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో పుష్కరిణిలో నీటిపై గాలితో కూడిన డ్రమ్ములను ఏర్పాటు చేసి, దానిపై మండపం రూపంలో ఉండే తెప్పను నిర్మిస్తున్నారు. రంగులు కూడా అద్దుతున్నారు. 18వ తేదీ నాటికి తెప్ప నిర్మాణాన్ని పూర్తిచేసి, ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. కాగా, తెప్పోత్సవాలను పురస్కరించుకుని మార్చి 20, 21 తేదీల్లో సహస్రదీపాలంకారసేవ, 22, 23, 24 తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.36 కోట్లు

తిరుమల, మార్చి9(ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.36 కోట్లు లభించింది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శుక్రవారం లెక్కించి శనివారం ఉదయం ప్రకటించింది. ఇక, శుక్రవారం 63,831 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 25,367 మంది తలనీలాలు సమర్పించారు.

నేడు అయోధ్యకాండ అఖండ పారాయణం

తిరుమల, మార్చి9(ఆంధ్రజ్యోతి) : లోకకల్యాణం కోసం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై ఆదివారం 18వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం నిర్వహించనున్నారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమంలో అయోధ్యకాండలోని 26 నుంచి 30వ సర్గ వరకు ఉన్న 156 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 181 శ్లోకాలను పారాయణం చేస్తారు. ఎస్వీ వేద విజ్ఞానపీఠం, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం, టీటీడీ వేదపండితులు, టీటీడీ సంభావన పండితులు, అన్నమాచార్య ప్రాజెక్ట్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పండితులు పాల్గొంటారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కోసం ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

టీడీపీ-జనసేనతో కుమ్మర్లకు పునర్జీవం

తిరుపతి, మార్చి9(ఆంధ్రజ్యోతి) : టీడీపీ-జనసేన పార్టీలు సంయుక్తంగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌తో అంతరించిపోతున్న చేతివృత్తులకు పునర్జీవం రాబోతుందని టీడీపీ తిరుపతి పార్లమెంటరీ శాలివాహన విభాగం అధ్యక్షుడు ఆముదాల తులసీదాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కామన్ వర్క్ షెడ్ల నిర్మాణాలతో వందలాది కుమ్మరి కుటుంబాలకు జీవనోపాధితో పాటు సంయుక్తంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. కుండలు, సిరామిక్స్ పాత్రల తయారీ పరిశ్రమల స్థాపనకు రుణాలు అందజేస్తామనడం అభినందనీయమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కుమ్మర్లంతా టీడీపీ-జనసేన వైపు నిలుస్తారని తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో సంఘ నాయకులు లక్ష్మయ్య, మురళి, శివ శంకరయ్య, నారాయణ ఉన్నారు.

రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జికి శంకుస్థాపన



తిరుపతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి ఆర్టీసీ బస్టాండు ఎదురుగా పాత వెంకటేశ్వర థియేటర్‌కు వెళ్లే రహదారి వైపు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. రూ2.17కోట్లు అంచనా వ్యయంతో ఏర్పాటు కానున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జికి ఎంపీ నిధుల నుంచి రూ75.8లక్షలు, నగరపాలక సంస్థ నుంచి రూ1.41లక్షలు కేటాయించారు. ఇది అందుబాటులోకి వస్తే వంతెనపై నడక ద్వారా అటూ, ఇటూ ప్రయాణం చేయవచ్చు. టీటీడీ చైర్మన్ కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితిసింగ్, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, అభినయరెడ్డి, రైల్వే, మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

స్థానికేతరులకు సీటిస్తే ఓటమి ఖాయం



మీడియాతో మాట్లాడుతున్న నారాయణవనం వైసీపీ నేతలు

తిరుపతి(ఆటోనగర్), మార్చి9 : సత్యవేడు సీటును స్థానికేతరులకు కేటాయిస్తే ఓడిపోవడం ఖాయమని నారాయణవనం మండల వైసీపీ నాయకులు దొరైవేలు, మోహన్ వెల్లడించారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం వారు మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం సత్యవేడు సీటు స్థానికేతరుడికి ఇవ్వడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో తమిళ, తెలుగు భాషలకు చెందిన వారి మధ్య తేడాలు ఉన్నాయని, ఈ దృష్ట్యా స్థానికేతరుడికి ఓటు వేయరని తెలిపారు. అంబేడ్కర్ ఆశయాలతో సామాజిక సేవ చేస్తున్న అపరంజికి సీటు కేటాయిస్తే గెలిపించుకుంటామని తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. సమావేశంలో నాయకులు రాజేంద్రన్, కృష్ణయ్య, శివరాజు, శౌరి పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు చూపండి

తిరుపతి(ఆటోనగర్) మార్చి 9 : ఎర్రగుట్టపై పేదలు గుడిసెలు వేసుకుంటే తొలగించారని, వారికి ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సీపీఎం నాయకులు వి.నాగరాజు, శివానందం డిమాండ్ చేశారు. యశోదానగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ పరిధిలోని జగనన్న పట్టాదారులకు స్థలాలు చూపడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. పేదల గుడిసెలు తొలగించి 15 రోజులు గడుస్తున్నా అర్హుల జాబితా తయారు చేయడంలో ఆర్డీవో, తహసీల్దార్లు నిర్లక్ష్యం వహించడం అన్యాయమన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే ఇంటి స్థలాలు ఇవ్వని పక్షంలో ఎర్రగుట్ట నుంచి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఇంటివరకు పాదయాత్ర చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దీప, నాగరాజు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వృద్ధుడి మృతి



రేణిగుంట, మార్చి 9: కారు ఢీకొని ఓ వృద్ధుడు శనివారం మృతి చెందాడు. గాజుల మండ్యం పోలీసుల కథనం మేరకు.. కేఎల్ఎం ఆస్పత్రి సర్కిల్ నుంచి పుత్తూరు వైపు వెళుతున్న ఓ కారు అశోక్ లేల్యాండ్ సర్వీసు సెంటర్ వద్ద రోడ్డుపక్కన నడిచి వెళుతున్న ఓ వృద్ధుడిని ఢీకొంది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని వివరాలు తెలియరాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



పిచ్చాటూరు, మార్చి 9: పిచ్చాటూరు బైపాస్ రోడ్డు నీరువాయి సర్కిల్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. మండలంలోని రామాపురం అరుంధతివాడకు చెందిన వెంకటేశులు అన్నపూర్ణమ్మ దంపతుల కుమారుడు భవానిశంకర్ (21). ఇతడు పిచ్చాటూరు జడ్పీ హైస్కూలులో పదో తరగతి చదువుతున్న తమ్ముడిని పాఠశాలలో వదిలేందుకు ద్విచక్ర వాహనంలో వెళ్లాడు. తమ్ముడిని వదిలేసి తిరిగి స్వగ్రామానికి వస్తున్నాడు. ఆ సమయంలో అతడి వెనుక వస్తున్న ట్రాక్టర్‌ను దానివెనుక వస్తున్న టిప్పర్ అతివేగంగా ఢీకొంది. దీంతో ట్రాక్టర్ ఇతడిని బలంగా ఢీకొంది. అతడు రోడ్డు పక్కన పడిపోయాడు. 108 ఆలస్యం అయ్యేలా ఉండడంతో స్థానికులు వెంటనే ఆటోలో పిచ్చాటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు అతడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ వెంకటేశ్వరులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్యవేడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు
దంపతులకు తీవ్రగాయాలు

తొట్టంబేడు, మార్చి 9: స్కూటర్‌ని ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో దంపతులకు తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన శ్రీకాళహస్తి మండలంలోని వెంకటగిరి -తిరుపతి ప్రధాన రహదారిలోని జగ్గరాజుపల్లి వద్ద చోటుచేసుకొంది. స్థానికుల కథనం మేరకు.. వెంకటగిరి వైపు నుంచి వస్తున్న స్కూటర్‌ను ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొంది దీంతో ద్విచక్ర వాహనంలో వస్తున్న ఆర్టీసీ కండక్టర్‌కు, ఆయన భార్యకు తీవ్రగాయాల య్యాయి. వారిని 108లో వెంకటగిరి ప్రభుత్వ ఆస్పత్రికి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. బాధితుల వివరాలు తెలియరాలేదు.

కేవీబీపురం ఎస్‌ఐ బాధ్యతల స్వీకరణ


ఎస్‌ఐ ఎస్ఎన్‌డీ షరీఫ్

కేవీబీపురం, మార్చి9: కేవీబీపురం ఎస్‌ఐగా ఎస్ఎన్‌డీ షరీఫ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు పలు వురు శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో నేరాల నియంత్రణకు కృషి చేస్తానన్నారు. కాగా ఇక్కడ పని చేస్తున్న ఎస్‌ఐ సునీల్ బదిలీ అయ్యారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

బైక్ అదుపుతప్పి మహిళ మృతి

చిట్టమూరు, మార్చి 9: బైక్ అదుపుతప్పి కింద పడడంతో మహిళ మృతి చెందిన ఘటన చిట్టమూరు మండలంలోని పల్లంపర్తి సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. సూళ్లూరుపేట మండలం పేర్నాడు గ్రామానికి చెందిన నాగూరమ్మ(32), అశోక్ దంపతులు చిట్టమూరు మండలంలోని కోగిలి సమీపంలోని రొయ్యల చెరువు వద్ద కాపలా ఉంటున్నారు. శనివారం రాత్రి వాకాడు మండలం పంట్రంగం శివాలయానికి బైక్‌లో వెళ్లి తిరిగి వస్తుండగా చిట్టమూరు మండలంలోని పల్లంపర్తి సమీపంలో అదుపుతప్పి కింద పడ్డారు. నాగూరమ్మ తీవ్రంగా గాయపడడంతో వాకాడు ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

పెయింటర్ ఆత్మహత్యాయత్నం

కోట, మార్చి 9: కోట మండలం ఊనుగుంటపాళెంకు చెందిన శేఖర్ శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబకలహాల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన శేఖర్ కర్పెంట్ ఆయిల్ తాగి అపస్మారకస్థితికి చేరుకున్నాడు. కుటుంబసభ్యులు గుర్తించి కోట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

షార్ ఉద్యోగుల కాలనీలో చోరీ


చోరీ జరిగిన ఇంట్లో చిందరవందరంగా ఉన్న వస్తువులు

సూళ్లూరుపేట, మార్చి 9: సూళ్లూరుపేట పట్టణంలోని షార్ ఉద్యోగులు నివాసం ఉండే డీఆర్‌డీఎల్, డీవోఎస్ కాలనీల్లో శుక్రవారం రాత్రి దొంగలు పడ్డారు. డీఆర్‌డీఎల్ కాలనీ ఓ ఇంట్లో దొంగతనానికి యత్నించి విఫలం చెందారు. సమీపంలో ఉన్న డీవోఎస్ కాలనీలోని సీ2-87 ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. పోలీసుల సమాచారం మేరకు... షార్‌లోని పెనుబాకం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జనార్దన్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఆయన భార్య రెడ్డెమ్మ సూళ్లూరుపేటలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్నారు. శుక్రవారం మహా మహాశివరాత్రి కావడంతో జనార్దన్ కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామమైన ఓజిలికి వెళ్లారు. శనివారం ఉదయం తిరిగి వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగలగొట్టి తలుపులు తీసి ఉండడంతో భయాందోళనకు గురయ్యారు. లోపలికి వెళ్లి చూడగా బీరువా తాళం పగళగొట్టి ఉంది. అందులో ఉన్న 8 సవర్ల బంగారు ఆభరణాలు, 120 గ్రాముల వెండి ఆభరణాలు కనిపించలేదు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ రహీంరెడ్డి తన సిబ్బందితో అక్కడకు చేరుకొని చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి బాధితులను వివరాలడిగి తెలుసుకొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే షార్ పరిపాలన విభాగ అధికారులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి వివరాలడిగి తెలుసుకొన్నారు. ఉద్యోగుల కాలనీలో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.

వరుస చోరీలతో ప్రజలు బెంబేలు..

సూళ్లూరుపేట పట్టణంలో ఇటీవల వరుస చోరీలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇంటికి తాళం వేసి బయటకుపోయి వచ్చేలోపు చోరీలు జరిగిపోతున్నాయి. వారం రోజుల క్రితం పరమేశ్వరి నగర్‌లో ఓ ఇంట్లో పట్ట పగలే రూ.4 లక్షలు నగదు, బంగారు ఆభరణాల చోరీ జరిగింది. అదేవిధంగా మన్నారుపోలూరులో రెండు ఇళ్లలో ఒకేరోజు చోరీకి పాల్పడ్డారు. ఓ దుకాణం తాళం పగళగొట్టి గల్లాపెట్టెలో ఉన్న నగదును అపరించుకొని వెళ్లారు. తాళం వేసి ఉన్న ఇంటిని టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారు. చోరీలు జరిగినప్పుడు పోలీసులు పరిశీలించి బాధితుల్ని ప్రశ్నలపై ప్రశ్నలు వేస్తున్నారే తప్ప దొంగతనాలు జరగకుండా నిఘా పెట్టడం లేదనే విమర్శలున్నాయి. పోలీసులు రాత్రి సమయాల్లో గస్తీ పెంచి నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ఏర్పేడు, మార్చి 9: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఆకాంక్ష స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవిబాబు అన్నారు. కోబాక పంచాయతీ లక్ష్మీవెంకటాపురం గిరిజనకాలనీలో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, ఎస్వీయూనివర్శిటీలోని మానవ హక్కులు, సామాజిక అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో బాల్య వివా హాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఈసీ మెంబర్ డాక్టర్ కోదండరామిరెడ్డి, సంస్థ వలంటీరు మస్తాన్, విద్యావేత్త మమత, గ్రామస్తులు పాల్గొన్నారు.

సామాజిక మార్పుకోసం ఉద్యమిద్దాం

రేణిగుంట, మార్చి 9: సమానత్వం, సాధికారత, సామాజిక మార్పు కోసం ఉద్య మిద్దామని ఐద్వా మండల కార్యదర్శి రాజేశ్వరి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వివేకానంద కాలనీలో ఇండ్ల సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో పేద మహిళలు వేసుకున్న ఇంటి స్థలంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనమ్మ, లక్ష్మి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొజ్జల కుటుంబాన్ని ఆశీర్వదించండి

ఏర్పేడు, మార్చి 9: వచ్చే ఎన్నికల్లో శ్రీకాళహస్తి నుంచి బొజ్జల కుటుంబాన్ని ఆశీర్వ దించాలని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి కోరారు. ఏర్పేడు మండలం కోబాక, కొత్తవీరాపురం గ్రామాల్లో శనివారం 'ఇంటింటికీ మీ బొజ్జల ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూరినాయుడు, ధనంజయులునాయుడు, శివశంకర్‌రెడ్డి, మోహన్‌నాయుడు, సతీష్ నాయుడు, నాగరాజు నాయుడు, పాపిరెడ్డి, నిరంజన్ బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ మృతికి సంతాపం

పిచ్చాటూరు, మార్చి 9: పిచ్చాటూరు ఇందిరానగర్ కాలనీకి చెందిన పాస్టర్ అరుల్(49) శనివారం మృతిచెందాడు. పాస్టర్‌కు శుక్రవారం గుండెనొప్పి రావడంతో తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస వదిలారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, టీడీపీ నేత జేడీ రాజశేఖర్ పాస్టర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పొత్తులతో వైసీపీ చిత్తు : హెలెన్

సత్యవేడు, మార్చి 9: రానున్న ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ పొత్తుతో వైసీపీ చిత్తు కావడం తథ్యమని టీడీపీ సత్యవేడు ఇన్‌చార్జి డాక్టర్ హెలెన్ పేర్కొన్నారు. పొత్తులపై ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసమే చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు బీజేపీతో పొత్తు పెట్టుకున్నారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.

కన్నుల పండువగా
కల్యాణోత్సవం

సత్యవేడు, మార్చి 9: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సత్యవేడు అటవీ అభివృద్ధి సంస్థ (ఏపీఎఫ్‌డీసీ) ప్రాంగణంలోని వనరాజ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఆ సంస్థ డీఎం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో శనివారం శివపార్వతుల కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. విశాలాక్షి విశ్వనాథ స్వామి వార్లకు ఆలయ అర్చకులు పంచామృతాలతో మహా అభిషేకం, పుష్పాలంకరణ, పూజ నైవేద్యాలు సమర్పించారు. అనంత రం శివపార్వతుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తిరుచానూరుకు చెందిన త్యాగరాజు స్వామి అర్చక బృందం కల్యాణోత్సవ ప్రక్రియను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల శివనామస్మరణతో ఆలయం మార్మోగింది.

టీడీపీ పాలనతోనే బీసీలకు రక్షణ


కోవనూరులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

కేవీబీపురం, మార్చి9: బీసీలకు రక్షణ కల్పించేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రామాంజుల నాయుడు తెలియజేశారు. శనివారం కోవనూరు గ్రామంలో 'బాబు ష్యూరిటీ..భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు, ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15వేలు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకూ నెలకు రూ.1500 ఇస్తామని వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్లమెంటరీ రైతు విభాగం అధ్యక్షుడు గోపీనాథ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, కిషోర్‌కుమార్, రవికుమార్ యాదవ్, శేఖర్, వెంకటయ్య, దాము తదితరులు పాల్గొన్నారు.

మధ్యప్రదేశ్ మాజీ సీఎంకు స్వాగతం



రేణిగుంట, మార్చి 9: మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు రేణిగుంట విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. శనివారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి విమానాశ్రయం చేరుకున్న ఆయనకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి స్వాగతం పలికారు. అనంతరం నెల్లూరులో జరిగే ఐదు జిల్లాల క్లస్టర్ సమావేశాల్లో పాల్గొనడానికి వెళ్లారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో బీజేపీ నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, మునిసుబ్రహ్మణ్యం, చంద్రప్ప, బాలాజీ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మిక వేదికల్లో ఎమ్మెల్యే రాజకీయ ప్రసంగాలు


రథోత్సవంలో మట్లాడుతున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, మార్చి 9: పవిత్రమైన ఆధ్యాత్మిక వేదికల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి రాజకీయ ప్రసంగాలు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. శ్రీకాళహస్తీశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం రథోత్సవం, రాత్రి నారద పుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించారు. రథోత్సవంలో మైకు చేతబట్టిన ఎమ్మెల్యే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ప్రచారానికి తెర తీశారు. ఇక రాత్రి నారద పుష్కరిణిలో స్వామి అమ్మవార్ల తెప్పోత్సవంలో మళ్లీ రాజకీయ ప్రస్తావన తెచ్చారు. తాను శ్రీకాళహస్తి శ్మశాన వాటికను కాశీ ఘాట్ తరహాలో అభివృద్ధి చేస్తానంటూ ప్రకటించుకున్నారు. అలాగే శ్రీకాళహస్తిలో గత పాలకులు చేయలేని ఎన్నో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. నారద పుష్కరిణి వద్ద 5000 మంది మహిళలకు పసుపు కుంకుమ, చీరలు పంపిణీకి సిద్ధం చేశానని అందరూ స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతటితో ఆగకుండా తనను మహిళలందరూ ఆశీర్వదించాలని కోరారు. స్వామి అమ్మవార్లు విహరించిన తెప్పలపై ఇలాంటి ప్రసంగాలు ఏమిటి అనుకుంటూ కొందరు భక్తులు లోలోపల మదనపడ్డారు. ఆ తరువాత చీరల కోసం జనం పెద్దఎత్తున ఎగబడ్డారు. దీంతో చీరలను జనంపై విసిరివేశారు. ఈ క్రమంలో తోపులాటలు జరిగాయి. పోలీసుల మహిళలను దురుసుగా తోయడంపై జనం అసహనం చెందారు.

అగస్త్యేశ్వరాలయంలో
లింగోద్భవ దర్శనం

తొట్టంబేడు, మార్చి 9: మండలంలోని శ్రీకాళహస్తీశ్వరస్వామివారి దేవస్థానం అనుబంధంగా పెద్దకన్నలిలో వెలసిన అగస్త్యేశ్వరాలయంలో స్వామివారు లింగోద్భవం ఘనంగా నిర్వహించారు. లింగోద్భవం అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు దేవస్థానం కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆసరా చెక్కు పంపిణీ

తొట్టంబేడు, మార్చి 9: మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కును శనివారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు వాసుదేవనాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మల, వైస్‌ఎంపీపీ మల్లికమ్మ, భాస్కర్‌రెడ్డి, గెరటారెడ్డి, మణి నాయుడు అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజారోహణం



తొట్టంబేడు, మార్చి 9: శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్‌పురం గ్రామంలో వెలసిన టీటీడీ అనుబంధ ఆలయం శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ధ్వజారోహణం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకొన్నారు. అనంతరం స్వామివారు శేషవాహనంపై గ్రామవీధుల్లో ఊరేగారు.

పరశురామేశ్వరుడికి కర్పూర హారతులు



ఏర్పేడు, మార్చి 9: కొండచుట్టు కార్య క్రమంలో భాగంగా గుడిమల్లంలో వెలసిన పార్వతీ దేవి సమేత పరశురామేశ్వరస్వామి వారి గ్రామోత్సవం శనివారం ఘనంగా నిర్వహిం చారు. గుడిమల్ల, పెనగడం, పాపా నాయుడు పేట, మర్రిమంద, గోవిందవరం, మునగల పాళెం, చెల్లూరు, కుక్కల కండ్రిగ తదితర గ్రామాల మీదుగా ఊరేగింపు సాగింది. ఆయా గ్రామాల్లో భక్తులు స్వామి అమ్మవార్లకు పూజలు చేసి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ పూజల్లో ఆలయ చైర్మన్ నరసింహ యాదవ్, ఈవో రామచంద్రారెడ్డి, గుడిమల్లం సర్పంచ్ సుబ్రహ్మణ్యంయాదవ్, వైసీపీ నాయకులు కిషోర్‌రెడ్డి, దినేష్‌యాదవ్, రమణయ్యయాదవ్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరికి గాయాలు


రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామిరెడ్డి

ఏర్పేడు, మార్చి 9: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికుల కథనం మేరకు.. ఏర్పేడు మండలం కృష్ణంపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి(45) ఏర్పేడులో హోటల్ నిర్వహిస్తున్నాడు. శనివారం సాయంత్రం రోడ్డు దాటుతుండగా ఓ వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. 108లో ఆయన్ను శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. రామిరెడ్డి కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు ఏర్పేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శివయ్యకు ప్రత్యేక పూజలు

కేవీబీపురం, మార్చి 9: మండలంలోని కళత్తూరు గ్రామంలో వెలసిన అంకాలమ్మ ఆలయంలో శివరాత్రి సందర్భంగా శివయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. లింగోద్భవ దర్శనం చేసుకుని భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త జయరామిరెడ్డి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

సిపాయి భరోసా అందజేత

తొట్టంబేడు, మార్చి 9: శ్రీకాళహస్తి మండలంలోని వేలవేడు దళితవాడకు చెందిన వెంకటాచలపతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం శనివారం వారి కుటుంబానికి సిపాయి భరోసా కింద 40 రకాల నిత్యావసర వస్తువులను అందజేశారు.

వైభవంగా కళ్యాణ వెంకన్న ఊంజలసేవ



నారాయణవనం, మార్చి 9: నారాయణవనంలోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకన్న ఊంజలసేవను వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి, నిత్యకైంకర్యాలు చేపట్టారు. అనంతరం స్వామివారిని, శ్రీదేవి, భూదేవి ఉత్సవర్లను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ బట్టాచార్య, శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకన్న ఊంజలసేవ నిర్వహించారు. భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆలయాధికారులు భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయాధికారులు నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి గ్రామోత్సవం



వడమాలపేట, మార్చి 9: అప్పలాయగుంలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీవారి గ్రామోత్సవం, ఊంజలసేవ వైభవంగా నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు చేపట్టారు. సాయంత్రం ఉభయ నాంచారులతో ప్రసన్న వెంకటేశ్వరస్వామిని సర్వాభరణాలు, పూలమాలలతో ఊయలలో అలంకరించి వేదమంత్రాలు, భక్తులు గోవింద నామ స్మరణల నడుమ శ్రీవారి ఊంజలసేవ నిర్వహించారు. అనంతరం సర్వాలంకార భూషితుడైన పద్మావతీ అండాల్ సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామిని మేళతాలలు, మంగళ వాయిద్యాల నడుమ మాడ వీదుల్లో ఊరేగించారు. భక్తులు నారికేళ, కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయానికి చేరుకున్న స్వామివారికి మంగళహారుతలిచ్చారు.

పుత్తూరు వార్తలు

సింగిరికోన జలపాతంలో పడి చిన్నారి మృతి

నారాయణవనం, మార్చి 9: మండల పరిధిలోని సింగిరి కోన జలపాతంలో పడి 18నెలల చిన్నారి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు... మండలంలోని అరణ్యం కండ్రిగ పంచాయతీ, ఈశ్వర యానాది కాలనీకి చెందిన సాయికుమార్, ద్రాక్షాయని దంపతులు కుమార్తె జ్ఞానం(18 నెలలు)తో కలిసి లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి వెళ్లారు. అక్కడి జలపాతంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు చిన్నారి జలపాతంలో పడి మునిగిపోయింది. స్థానికులు గమనించి బయటతీసి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందింది.

నేడు టీడీపీ కార్యాలయం ప్రారంభం

పుత్తూరు అర్బన్, మార్చి 9: పట్టణంలోని కళ్యాణపురం వద్ద ఉన్న ఫైర్‌స్టేషన్ ఎదురుగా టీడీపీ కార్యాలయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు నగరి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు తెలిపారు. అలాగే 11 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఏఎంసీ కల్యాణ మండపంలో పార్టీ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి మున్సిపాలిటీ, రూరల్ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం

వడమాలపేట, మార్చి 9: స్థానిక భవానీ శంకర దేవాలయంలో శుక్రవారం అర్థరాత్రి మహాశివునికి శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం విశేషంగా అలంకరించి మంగళ హారుతులిచ్చారు.

అరాచక పాలనతో యువత విసిగిపోయారు: భానుప్రకాష్


టీడీపీలో చేరిన యువకులతో భానుప్రకాష్

వడమాలపేట, మార్చి 9: ప్రభుత్వ అరాచకాలతో విసిగి వేసారుతున్న ప్రజలు, యువకులు టీడీపీకి మద్దతు తెలుపుతున్నారని నగరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ చెప్పారు. శనివారం వడమాలపేటకు చెందిని యువకులు టీడీపీలో చేరారు. వారికి భానుప్రకాష్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీమేనిఫెస్టోతో యువత టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. టీడీపీ సీనియర్ నాయకులు జానీబాషా, చాన్‌భాషా, అమీర్ సాహెబ్ ఆధ్వర్యంలో ముస్లీం యువకులు రెహమాన్, బాబులాల్, యాకూబ్ భాషా, హబీబ్, నజీర్, యుగాలు, సునీల్, హరీష్, శివయ్య, రాజ్‌కుమార్ టీడీపీ చేరారు. కార్యక్రమంలో నాయకులు చినబాబు, వెంకటయ్య, ధనంజయులు నాయుడు, శివ పాల్గొన్నారు.

చంద్రన్నతోనే ప్రజా సంక్షేమం


కరపత్రాలను అందిస్తున్న టీడీపీ నాయకులు

నారాయణవనం, మార్చి 9: రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని సత్యవేడు టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ హెలెన్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎగవగాండ్ల వీధిలో టీడీపీ అమలు చేయనున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలపై ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా హెలెన్ మాట్లాడుతూ బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. టీడీపీ మండలాధ్యక్షుడు గిరిబాబు, నాయకులు పాల్గొన్నారు.

నారాయణవనం ఎస్‌ఐగా లక్ష్మీనారాయణ



నారాయణవనం, మార్చి 9: నారాయణవనం ఎస్‌ఐగా లక్ష్మీనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న పరమేష్ నాయక్ తిరుపతికి బదిలీ కాగా, తిరుపతి నుంచి లక్ష్మీనారాయణ నారాయణవనం వచ్చారు.

శివభక్తులకు అన్నదానం

వడమాలపేట, మార్చి 9: సదాశివకోన నుంచి వచ్చే భక్తులు పాదిరేడు శివాలయంలో స్థానికులు శనివారం అన్నదానం చేశారు. స్థానిక శివాలయంలో శివరాత్రి మరుసటి రోజు స్వామివారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 300 మందికి అన్నదానం చేశారు. దాతలు గణపతి, చుక్కా శేఖర్, చందు, చరణ్, శేఖర్, సాంబయ్య, రోసినాయుడు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వరదయ్యపాళెం, మార్చి 9: ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సత్యవేడు సీఐ దివాకర్‌రెడ్డి అన్నారు. సంత వేలూరు పంచాయతీ, వరదయ్యపాళెంలోని ఆర్‌ఆర్ కల్యాణ మండపం నుంచి ఆర్టీసీ బస్టాండు, గంగకట్ట కాలువ వరకు పోలీసు కవాతు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 30 యాక్ట్ అమలులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ ప్రతాప్, ఏఎస్‌ఐ షణ్ముగం, హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా, మణికంఠ, హరి, సుబ్బు, సుధీర్ పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న సత్రవాడ ప్రవీణ్, ఎస్సీవి దిలీప్

శ్రీకాళహస్తి, మార్చి 9: శ్రీకాళహస్తిలో శనివారం జరిగిన రథోత్సవంలో భాగంగా దాతలు పెద్దఎత్తున భక్తులకు అన్నదానాలు చేశారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు సత్రవాడ ముని రామయ్య, ఎస్సీవీ నాయుడు కుమారులు సత్రవాడ ప్రవీణ్, ఎస్సీవీ దిలీప్ సంయుక్తంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, టీడీపీ తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు, మాజీ కౌన్సిలర్లు ప్రసాద్‌నాయుడు, మోహన్ గౌడ్, నాయకులు మునిశేఖర్ గౌడ్, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ● పెళ్లి మండపం వద్ద ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, పెళ్లి మండపం సమీపంలో యంగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, చతుర్మాడ వీధుల్లో పెద్దఎత్తున వితరణలు జరిగాయి.

పాపం కళాకారులు

శ్రీకాళహస్తి, మార్చి 9: రథోత్సవంలో కోలాట నృత్యాలు ప్రదర్శించిన తమకు కనీసం ఆలయం తరఫున మంచినీరు కూడా సరఫరా చేయలేదని కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ప్రైవేటు వ్యక్తికి ధూర్జటి కళా ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, కోలాట బృందాల పర్యవేక్షణ అప్పగించారు. అయితే ప్రతి సంవత్సరం ఉత్సవాల్లో నృత్యాలు చేసే కళాకారులకు వాటర్ బాటిళ్లు ముందుగానే అందజేస్తుం టారు. శనివారం రోజున ఎవరూ పట్టించుకోలేని వాపోయారు. తీవ్ర ఎండలో దాతల సహాయంతో నీరు తాగాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

అమలు చేయాల్సిన వారే అతిక్రమిస్తే..



శ్రీకాళహస్తి, మార్చి 9: ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయాల్సిన వారే అతిక్రమించడం ఏంటని భక్తులు అసహనం వ్యక్తం చేశారు. రథోత్సవంలో రద్దీ దృష్ట్యా చతుర్మాల వీధుల్లోకి ఎలాంటి వాహనాలు ప్రవేశించకుండా దిగ్బంధం చేశారు. స్థాని కంగా నివాస గృహాలు ఉన్న వారి ద్విచక్ర వాహనాలను సైతం అనుమ తించలేదు. అయితే ఇరుకైన భేరివారి మండపం ప్రాంతంలో పోలీస్ బాసులు తమ వాహనాన్ని అత్యంత రద్దీ సమయంలో మాడ వీధిలోకి తీసుకువచ్చారు. భక్తులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తిరిగి వెనక్కి వెళ్లారు.

మహాశివరాత్రి ప్రశాంతం : ఎస్పీ



శ్రీకాళహస్తి, మార్చి 9: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినం ప్రశాంతంగా నిర్వహిం చామని ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ తెలిపారు. ముక్కంటి ఆలయంలో మహాశివరాత్రి రద్దీ దృష్ట్యా ఆయన స్వయంగా క్యూలైన్లను పరిశీలించారు. ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన బందోబస్తుతో సాఫీగా దర్శనం కల్పించామని తెలిపారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

శ్రీకాళహస్తి, మార్చి 9: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన రథోత్సవంలో ఎస్టీయూ ఆధ్వర్యంలో వెయ్యి మంది భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యాయ వాణి సంపాదకులు నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్, బాబు, జగన్నాథం, ఆర్థిక కార్యదర్శి మోహన్, సీపీఐ ఏరియా కార్యదర్శి గురవయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు శ్రీనివాసులు నాయుడు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల జిల్లా శాఖకు ఎంపికైన వారికి జిల్లా కార్యవర్గ సభ్యులు 30 మందిని ఘనంగా సన్మానించారు.

విశ్రాంత మహిళా ఉద్యోగులకు సన్మానం

రేణిగుంట, మార్చి 9: రైల్వేలో ఉద్యోగ విరమణ పొందిన మహిళలను మహిళా దినోత్సవం పురస్క రించుకుని పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. శనివారం స్థానిక రైల్వే పెన్షనర్స్ కార్యాలయంలో ఈ సన్మాన సభ జరిగింది. మహిళా పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీ వారు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తామని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. అనంతరం విశ్రాంత మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు రాజేంద్రన్, షణ్ముగం, నగేష్, హుస్సేన్, సుధాకర్‌బాబు, రామ్మూర్తి, రవిబాబు పాల్గొన్నారు.

విజృంభించిన దొంగలు

● ఐదు బంగారు చైన్లు, మూడు సెల్‌ఫోన్ల చోరీ

శ్రీకాళహస్తి, మార్చి 9: శ్రీకాళహస్తిలో శనివారం జరిగిన రథోత్సవంలో దొంగలు విజృంభిం చారు. ఐదుగురు మహిళల మెడలోని బంగారు చైన్లు మాయం చేశారు. తేరు వీధి నుంచి సూపర్ బజార్ కూడలి లోపల ముగ్గురు మహిళల మెడలో చైన్లు చోరీకి గురయ్యాయి. అలాగే పెళ్లి మండపం నుంచి భేరివారి మండపం మధ్యలో మరో ఇద్దరి మహిళల మెడలో బంగారు చైన్లు అదృశ్యం అయ్యాయి. మొత్తం ఐదుగురు మహిళల వద్ద కలిపి సుమారు 120 గ్రాముల బంగారు చైన్లు చోరీ జరిగినట్లు బాధితులు 1వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే సెల్‌ఫోన్లు చోరీ జరిగినట్టు ముగ్గురు యువకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వైభవంగా గ్రామోత్సవం

వరదయ్యపాళెం, మార్చి 9: వరదయ్యపాళెం మండలంలోని త్రయంబ కేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలను పురస్కరిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. విశేషంగా అలకరించారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గ్రామంలో స్వామివారు ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు.

అభివృద్ధి కావాలంటే టీడీపీ రావాలి



డాక్టర్ ఎస్ నాగరాజు

వరదయ్యపాళెం, మార్చి 9: రాష్ట్రంలో అభివృద్ధి కావాలంటే టీడీపీ మళ్లీ అధికా రంలోకి రావాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ నాగరాజు తెలియజేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. జనసేన, టీడీపీ ఉమ్మడి మ్యానిఫెస్టోలో బీసీ డిక్లరేషన్ పొందుపరచడం సంతోషకరమన్నారు. ఈ నెల 17న చిలకలూరి పేటలో జరిగే సభలో పూర్తి మ్యానిఫెస్టోను ప్రకటిస్తారి వివరిం చారు. ఈ సభలో ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలన్నారు.

పారిశుధ్య చర్యలు

శ్రీకాళహస్తి, మార్చి 9: శ్రీకాళహస్తి చతుర్మాడ వీధుల్లో శనివారం జరిగిన రథోత్సవం సందర్భంగా చురుగ్గా పారిశుధ్య చర్యలు నిర్వహించారు. రథోత్సవం పురస్కరించుకుని రథాలపై ఉప్పు, మిరియాలను భక్తులు పెద్దఎత్తున చల్లారు. ఇక అన్నదానాలు, నీళ్ల, మజ్జిగ ప్యాకెట్లు, ఇతర వితరణలతో వీధుల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. రథాలు సాగిన వెంటనే కమిషనర్ రమేష్ బాబు సిబ్బందితో అప్పటికప్పుడు వీధులను శుభ్రం చేయించారు.

నంది సేవలో తోపులాటలు

శ్రీకాళహస్తి, మార్చి 9: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం రాత్రి జరిగిన నంది సేవలో తోపులాటలు చోటుచేసుకున్నాయి. భక్తులు అధికసంఖ్యలో నంది సేవను దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఉదయం నుంచి అలసిపోయిన భద్రతా సిబ్బంది భక్తులను కట్టడి చేయడంలో నానా ఇబ్బందులు పడ్డారు. తోపులాటలతో మహిళలకు, వృద్ధులకు అవస్థలు తప్పలేదు.

నృత్యం.. అద్వితీయం





శ్రావణ్ బృందం భక్తిరంజని, రేష్మామీనన్ మోహినీ అట్టం నృత్యప్రదర్శన



ముక్కంటికి స్మృతి వారియర్స్ నృత్యార్చన

తొట్టంబేడు, మార్చి 9: అహంకారం మనిషి పతనానికి నాంది అని దక్షయజ్ఞం సారాంశం అదేనని ప్రవచనకర్త కాశీభట్ల భాస్కర్‌శర్మ ఆచార్య తెలియ జేశారు. శ్రీకాళహస్తి మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా తెప్పోత్స వాన్ని పురస్కరించు కొని నారద పుష్క రిణిలో శనివారం ప్రవచనకర్త కాశీభట్ల బాస్కర్‌శర్మ ఆచార్య, కడప వారిచే దక్షయజ్ఞం ప్రవచనం దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. ఆయన దక్షయజ్ఞం ఘట్టంను కళ్లకు కట్టినట్లు భక్తులను వివరించారు. ముందుగా నృత్యశ్రీ స్కూల్‌ఆఫ్ ప్రోగామింగ్ ఆర్ట్స్, బెంగళూరు స్మృతి వారియర్స్ బృందం నృత్యప్రదర్శన, రేష్మామీనన్ కేరళ వారిచే మోహినీ అట్టం నృత్య ప్రదర్శనలు, శ్రావణ్ చెన్నై వారిచే భక్తిరంజని కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కళా కారులను దేవస్థానం అధికారులు దుశ్శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.





ప్రవచనాలు చెబుతున్న కాశీభట్ల, స్మృతి వారియర్స్ బృందం నృత్యప్రదర్శన

ఆకతాయిలను మందలిస్తే దాడి చేశారు

కానిస్టేబుల్ ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు

నాగలాపురం, మార్చి 9: భక్తులను అల్లరి చేస్తున్న వారిని మందలించిన కానిస్టేబుల్‌పై ఆకతాయిలు దాడిచేశారు. ఈ ఘటన నాగలాపురం మండలంలోని బీరుప్పంలో జరిగింది. కానిస్టేబుల్ రఘు ఫిర్యాదు మేరకు... బీరకుప్పం సమీపంలోని భూపతేశ్వర కోనవద్ద ఉన్న శివాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు జరుగుతున్నాయి. ఎస్‌ఐ ఓబయ్య ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బంది రఘు, కృష్ణ ఇక్కడ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి బీరకుప్పం హరిజనవాడకు చెందిన గౌతమ్, ప్రతాప్, జీవన్ అనే యువకులు ఆలయ పరిసరాల్లో అరుపులు, కేకలు పెట్టడం, ఆలయానికి వచ్చిన భక్తులను అల్లరిచేయడాన్ని కానిస్టేబుళ్లు గుర్తించారు. కానిస్టేబుళ్లు వారిని మందలించి పంపించేశారు. అనంతరం తెల్లవారు జామున కానిస్టేబుళ్లు రఘు, క్రిష్ణ విధులు ముగించుకుని స్టేషన్‌కు బైక్‌పై తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో బీరకుప్పం బస్టాప్ వద్ద ఆ ముగ్గురు యువకులు వారిని ఆపి కానిస్టేబుల్ రఘుపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఆయన కుడి చేయికి గాయమైంది. ఈ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన అదే గ్రామానికి చెందిన సాయికుమార్‌పైనా దాడి చేశారు. ఎస్‌ఐ ఓబయ్య కేసునమోదు చేశారు.

రథోత్సవంలో టీడీపీ నేతల పూజలు

శ్రీకాళహస్తి, మార్చి 9: శ్రీకాళహస్తిలో శనివారం జరిగిన రథోత్సవంలో టీడీపీ నేతలు, బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి పూజలు చేశారు. పెళ్లి మండపం సమీపంలో రథాలకు కొబ్బరి కాయలు కొట్టి కర్పూర నీరాజనాలు సమర్పించారు. .

ఆగ్రా మెట్రోకు శ్రీసిటీ -హంటర్ డగ్లస్ హంగులు



ఆగ్రా తాజ్ మహల్ మెట్రో స్టేషన్

శ్రీసిటీ, మార్చి 9: ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రాలోని తాజ్ మహల్ మెట్రో స్టేషన్ రూపకల్పన, నిర్మాణంలో శ్రీసిటీలోని హంటర్ డగ్లస్ పరిశ్రమ కీలక పాత్ర పోషించింది. ప్రయాణి కులకు ఆకర్షణీయంగా ధ్వని ప్రశాంతత ఉండేలా కంపెనీ వినూత్న ఉత్పత్తులైన ఉడ్-ఫినిష్ మెటల్ బేఫిల్స్, లీనియర్ మెటల్ సీలింగ్‌లను ఇందులో వినియోగించారు. ఇది స్టేషన్‌కు మరింత వన్నె తెచ్చింది. తమ కంపెనీ పాత్ర గురించి హంటర్ డగ్లస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ పి.కె.సుందరమూర్తి సంతోషం వ్యక్తం చేశారు. హంటర్ డగ్లస్ అందిస్తున్న సహకారాన్ని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రశంసించారు.

ముగిసిన ఉరుసు

రేణిగుంట, మార్చి 9: రేణిగుంటలోని మిరి యాల బాబా గౌసియా ఆశ్రమ 65వ వార్షిక ఉరుసును రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం వైద్యులు డాక్టర్ ఆలీ అహ్మద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు వందమందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మత సామరస్యంపై సర్వమతాల చిన్నపిల్లలకు పలు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. పేదలకు అన్నదానం చేశారు. మహారాష్ట్ర నాగపూర్‌కు చెందిన నసీం జానీ ఖవ్వాల్, ఖలీల్ షైదా ఖవ్వాల్‌తో ఖవ్వాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌసియా ఆశ్రమ పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో పలువురి చేరిక



తొట్టంబేడు, మార్చి 9: చిట్టత్తూరు దళితవాడకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు వైసీపీ నాయకులు చిల్లకూరు చెంగారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. శనివారం ఊరం దూరులోని తన ఇంటి వద్ద బొజ్జల సుధీర్‌రెడ్డి వారికి పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమెల్యే చేస్తున్న అక్రమాలు, అరాచకాలు భరించలేక టీడీపీలో చేరామన్నారు. రానున్న ఎనికల్లో టీడీపీ విజయానికి కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునిరాజనాయుడు, వెంకటాచలం, బాలాజీరెడ్డి, ప్రతాప్, బాబురెడ్డి, వేణురెడ్డి, వెంకటయ్య, మణి, సురేష్ పాల్గొన్నారు.

ముక్కంటి బ్రహ్మోత్సవాల్లో నేడు..

స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం, స్కంధరాత్రి (మాఘ బహుళ అమావాస్య ఆదివారం)

ఉభయదారులు

ఉదయం : పసుపులేటి రాజగోపాల్ కుమారులు, శ్రీకాళహస్తి

రాత్రి : కైకావారి వారి సంఘం, చెంబేడుతో పాటు 14 గ్రామలు(స్వామి వారి తరఫున) సెంగుందర్ కులవెళ్లత్తూరు మరబినార్ సంఘం, తురుత్తణి తాలూకా తిరువళ్లూరు జిల్లా(అమ్మవారి తరఫున) ● ఉత్సవరులు తిరిగి ఆలయానికి చేరుకునే సమయంలో ఏనుగుల మండపం వద్ద ఉభయానికి వెంకటగిరి చెందిన యతిరాజులు, సుబ్రమణ్యం

వాహనసేవలు...

ఉదయం 9 గంటలకు అధికార నంది, కామదేనువు వాహనసేవ

● రాత్రి 9 గంటలకు శేష, యాళి వాహనసేవ

నిత్య ఉత్సవాల వివరాలు..

- ఉదయం 4:30 గంటలకు, మంగళ వాయిద్యాలు
- ఉదయం 5 గంటలకు: గోపూజ, సర్వదర్శనం
- ఉదయం 6 గంటలకు; ప్రథమ కాల అభిషేకం
- ఉదయం 7 గంటలకు, ద్వితీయ కాల అభిషేకం
- ఉదయం 9 గంటలకు పరివార దేవాలయాల నైవేద్యం
- ఉదయం 10 గంటలకు స్వామిఅమ్మవార్ల పురవీధుల ఉత్సవం
- ఉదయం 10:30 గంటలకు ఉచ్ఛికాల అభిషేకం
- సాయంత్రం 5 గంటలకు ప్రదోష కాలాభిషేకం
- రాత్రి 8 గంటలకు స్వామి, అమ్మవార్ల పురవీధుల ఉత్సవం
- అర్ధరాత్రి పైన వేకువ జామున 3:30కి స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం
- ఉదయం 6నుంచి సాయంత్రం 6 వరకు రాహుకేతు సర్పదోష నివారణ పూజలు

ముక్కంటి కల్యాణం..ముల్లోక సంబరం

- వధువుగా సర్వమంగళాదేవి
- వరుడుగా వాల్మీకేశ్వరుడు
- వైభవంగా పల్లికొండేశ్వరుని కల్యాణోత్సవం





ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు, కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

నాగలాపురం, మార్చి 9: ముక్కంటి కల్యాణోత్సవం ముల్లోక సంబరమైంది. సురుటుపల్లె పల్లికొండేశ్వ రాలయంలో శనివారం సాయంత్రం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని వైభోపేతంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేశన్ గురుక్కల్ ఆలయం లోని పరివార దేవతలకు అభిషేకాది కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం 4గంటల ప్రాంతంలో యాగశాల మండపంలో శాస్త్రోక్తంగా యాగశాల పూజలు నిర్వహించారు. అనంతరం వధువుగా సర్వమంగళా దేవిని, వరుడిగా వాల్మీకేశ్వరస్వామిని ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక పైకి వేంచేపు చేశారు. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో, బంగారు ఆభరణాలతో, పట్టు వస్త్రాలతో దివ్యాంగ సుందరంగా ముస్తాబు చేసి దీప, ధూప నైవేద్యాలు సమర్పించారు. దీపారాధనంతరం స్వామి, అమ్మవార్ల ఎదుట అగ్ని గుండాన్ని ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ మాంగళ్యధారణ చేసి పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం జరిపించారు. సుమారు 2గంటల సేపు కల్యాణోత్సవం కనుల పండువగా సాగింది. ఈ కళ్యాణోత్సవానికి తమిళ నాడులోని ఊత్తుకోటకు చెందిన సి.ఎన్.సీ ప్రభాకర్‌శెట్టి కుటుంబీకులు ఉభయదారులుగా వ్యవహరించారు.

కల్పవక్ష వాహనంపై వధూవరుల చిద్విలాసం

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామి, అమ్మవార్లు కల్పవృక్ష వాహనంపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. మంగళ వాయిద్యాలు, కోలాటాలు, భజన బృందాల నడుమ అత్యంత వైభవంగా తిరువీధి ఉత్సవం సాగింది. భక్తులు కర్పూర నీరాజనాలు పలికారు. ఈ పూజలకు ఊత్తుకోటకు చెందిన ఆలయ మాజీ చూర్మన్ వెంకటరామరాజు కుటుంబీకులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ కార్య క్రమాలను ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీరెడ్డి, ఈవో రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ప్రత్యేక ఆహ్వానితులు బాలిరెడ్డి రాధాక్రిష్ణారెడ్డి, సభ్యులు అజయ్‌కుమార్, మునివేలు, సత్య, చిత్ర, ఎస్.ఎం సురేష్, కవిత, మంజుల, ఆనందుడు, తదితరులు పర్యవేక్షించారు.